ప్రజా వాయిస్

PRAJA VOICE ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక:99 | ఎడిటర్:మేనం శ్యామ్ | శుక్రవారం 30-10-2026 | పేజీలు: 10

దేశరాజధాని ఢిల్లీలో ఈరోజు బంగారం ధర

తులం బంగారం (10 గ్రాములు)

1,32,100/- (22 క్యారెట్స్)

1,44,110/- (24 క్యారెట్స్)

సిరా చుక్క

ప్రజా సమస్యలపై అహర్నిశలు
గళమెత్తే కలానికి..
తన సొంతింటి హక్కు కోసం
ఏళ్ల తరబడి నిరీక్షణే మిగులుతోంది.
ఎన్నికల వేళ పాలకులు గుప్పించే
ఘనమైన హామీలు,
తీరా గెలిచాక అధికారుల ఫైళ్లలోనే
ముగిగిపోతున్నాయి.
కమిటీలు, నివేదికల పేరుతో
కాలయాపన చేస్తూ
జర్నలిస్టుల గోడును పాలకవర్గం
పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది.
సమాజ శ్రేయస్సుకు పునాదిగా నిలిచే
విలేకరుల సంక్షేమంపై
ప్రభుత్వం తీరు అత్యంత విచారకరం.
మాటలకే పరిమితం కాకుండా
అర్హులైన జర్నలిస్టులందరికీ
వెంటనే స్థలాలు కేటాయించి
న్యాయం చేయాలి.
రాతల ద్వారా హక్కులను
కాపాడే పాలకులే..
రాతగాళ్ల కనీస హక్కులను
కాలరాయడం తగదు!

వంగ రాజు గౌడ్ ,
సీనియర్ జర్నలిస్టు హుస్నాబాద్

పెట్టుబడులు రెట్టింపు చేయండి.!

- భరోసా నాది.. బాధ్యత నాది
- పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- పెట్టుబడులకు భద్రత.. పరిశ్రమలకు ప్రభుత్వ సహకారం
- అడ్డంకుల తొలగింపునకు వ్యక్తిగత బాధ్యత
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- డిసెంబరు 7 నుంచి భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్

ప్రజా వాయిస్,న్యూఢిల్లీ: తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. పెట్టుబడులకు భద్రత కల్పించడం, పరిశ్రమల వృద్ధికి అవసరమైన సహకారం అందించడం తన బాధ్యతగా పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు తమ ప్రణాళికలను మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. పెట్టుబడుల విషయంలో విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంతోపాటు, పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే అడ్డంకులను తొలగిస్తానని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026' సన్నాహక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

పెట్టుబడులు పెంచండి

తెలంగాణలో ఎంత పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారో ఒక సంఖ్యను నిర్ణయించుకుని, ఆ మొత్తాన్ని రెట్టింపు చేయండి. మీరు ఆశించే వృద్ధి రేటు, లాభాలనూ పెంచుకోండి. అందుకు నా నుంచి ఏం కావాలో చెప్పండి. మీ పెట్టుబడులకు సంరక్షకుడిగా ఉంటా'' అని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు హామీ ఇచ్చారు. వ్యాపార రంగంలో వారికి ఎక్కువ అనుభవం ఉంటుందని, వారి అభిప్రాయాలను తెలుసుకుని, విలువైన సూచనలను ప్రభుత్వ విధానాల్లో అమలు చేస్తామని చెప్పారు.

మూడున్నర దశాబ్దాల ప్రణాళిక

తెలంగాణను దీర్ఘకాలిక ఆర్థిక ప్రగతి దిశగా నడిపించేందుకు 'తెలంగాణ రైజింగ్–2047' ప్రణాళికను రూపొందించినట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. 2034 నాటికి రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగితే, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ లక్ష్యాల సాధనకు పారిశ్రామికవేత్తలు తమ ఆలోచనలు, సూచనలు అందించాలని కోరారు.

ప్రపంచ నగరాలతో పోటీ

హైదరాబాద్‌ను న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి ప్రపంచ నగరాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లాలన్నది తమ లక్ష్యమని సీఎం చెప్పారు. నగర చారిత్రక వైభవం, మౌలిక సదుపాయాలు, మేధోసంపత్తి పెట్టుబడులకు అనుకూలమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, హైదరాబాద్,చెన్నై, హైదరాబాద్,బెంగళూరు, హైదరాబాద్,పుణె హైస్పీడ్ రైలు కారిడార్లు, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు,

మిగతా 2లో

కుటుంబ కలహం.. కడతేర్చిన కక్ష.!

- ఇనుప రాడ్లు, బండరాళ్లతో దాడి
- చికిత్స పొందుతూ భర్త మృతి
- భార్య ఫిర్యాదుతో రగిలిన ఆగ్రహమే కారణమా.?
- అర్ధరాత్రి దాడి.. ద్విచక్రవాహనానికి నిప్పు
- హైదరాబాద్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి కన్నుమూత
- భార్యను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం
- పలు కోణాల్లో పోలీసుల దర్యాప్తు

2 లో

మియాపూర్ భూములపై 'సుప్రీం' ముద్ర.!

- 550.39 ఎకరాలు ప్రభుత్వానివే
- ప్రైవేటు వ్యక్తుల అప్పీళ్లకు సుప్రీంకోర్టు తిరస్కరణ
- రెండు దశాబ్దాలకు పైగా సాగిన న్యాయపోరాటంలో కీలక మలుపు
- సర్వే నంబర్లు 100, 101పై హక్కుల వివాదానికి తెర
- ప్రత్యేక కోర్టు, హైకోర్టు తీర్పులే సమర్థిస్తూ అత్యున్నత న్యాయస్థానం నిర్ణయం

2లో

రేషన్ బియ్యంపై రైస్ మాఫియా కన్ను..!

- పేదల బియ్యానికి పాలిష్.. బ్రాండెడ్ ముసుగు
- రేషన్ బియ్యాన్ని సన్నబియ్యంగా మార్చి మార్కెట్‌లోకి
- కిలో రూ.80 నుంచి రూ.100 వరకు విక్రయాలు
- కర్మన్‌ఘాట్‌లో సివిల్ సప్లయ్స్, విజిలెన్స్ మెరుపు దాడులు
- 25 కిలోల బ్యాగులో 22 కిలోలే.. తూకంలోనూ టోకరా
- ట్రేడ్ లైసెన్స్ లేకుండానే రైస్ డిపోల నిర్వహణ

ప్రజా వాయిస్,హైదరాబాద్: పేదల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యం.. అక్రమ వ్యాపారుల పాలిట కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు తూట్లు పొడుస్తూ.. పేదలకు అందాల్సిన బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, పాలిష్ చేసి, బ్రాండెడ్ కంపెనీల పేర్లతో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్న రైస్ మాఫియా గుట్టు రట్టయింది. నగరంలోని కర్మన్‌ఘాట్ ప్రాంతంలో సివిల్ సప్లయ్స్, విజిలెన్స్ అధికారులు ఏకకాలంలో నిర్వహించిన దాడుల్లో విస్తుపోయే అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.

పేదల బియ్యమే.. వ్యాపారుల లాభాల బాట

ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వాటిని రైస్ మిల్లుల్లో పాలిష్ చేసి, సన్నబియ్యం మాదిరిగా తయారు చేస్తున్నారు. అనంతరం వివిధ బ్రాండెడ్ కంపెనీల పేర్లతో సంచుల్లో నింపి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ప్రస్తుతం సన్నబియ్యం ధరలు

మిగతా 2లో

క్షమాపణలతో కొలిక్కి రానున్న వివాదం.?

- రెండేళ్ల నాటి వ్యాఖ్యలపై కొండా సురేఖ బహిరంగ క్షమాపణ
- 'నిజం ఎప్పటికైనా నిలకడ మీదనే తేలుతుంది'
- తప్పుడు ఆరోపణలు చేసిన వారంతా సారీ చెప్పాల్సిందే
- సురేఖ క్షమాపణలపై కేటీఆర్ స్పందన
- లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి నిర్ణయం

2 లో

మాటల మంటకు క్షమాపణలతో ముగింపు.!

- కేటీఆర్‌పై గత వ్యాఖ్యల పట్ల కొండా సురేఖ విచారం
- నిరాధార వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అంగీకారం
- ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే మాట్లాడానని వివరణ
- కేటీఆర్, కుటుంబ సభ్యులను బాధపెట్టే ఉద్దేశం లేదని స్పష్టీకరణ
- గతంలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన
- తన మాటలు నొప్పించి ఉంటే క్షమించాలని మాజీ మంత్రి వేడుకోలు

ప్రజా వాయిస్,హైదరాబాద్: రాజకీయ విమర్శల వేడి.. వ్యక్తిగత వ్యాఖ్యల దుమారం.. ఇప్పుడు క్షమాపణలతో కొత్త మలుపు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై గతంలో చేసిన వ్యక్తిగత దూషణల పట్ల మాజీ మంత్రి కొండా సురేఖ విచారం వ్యక్తం చేశారు. ఆనాడు చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని, అలా మాట్లాడకుండా ఉండాల్సిందని అంగీకరిస్తూ క్షమాపణలు తెలిపారు.ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ విధంగా మాట్లాడానని కొండా సురేఖ వివరణ ఇచ్చారు. ఉద్దేశపూర్వకంగా కేటీఆర్‌ను లేదా ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శల సందర్భంలో మాటలు హద్దులు దాటాయని, అందుకు తాను చింతిస్తున్నానని పేర్కొన్నారు.

బాధపెట్టే ఉద్దేశం లేదంటూ..

కేటీఆర్ లేదా ఆయన కుటుంబ సభ్యులను బాధపెట్టాలనే ఉద్దేశం తనకు ఎంతమాత్రం లేదని కొండా సురేఖ తెలిపారు. వారి ప్రతిష్టకు భంగం కలిగించాలనే దురుద్దేశంతో వ్యాఖ్యలు చేయలేదని వివరించారు. గతంలో తాను చేసిన కొన్ని నిరాధార వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అంగీకరించారు.తన వ్యాఖ్యలు కేటీఆర్‌ను లేదా ఆయన కుటుంబ సభ్యులను నొప్పించి ఉంటే అందుకు చింతిస్తున్నానని పేర్కొన్నారు. గతంలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటిస్తూ క్షమాపణలు

మిగతా 2లో

ఆరుగురు సీఎంలతోనే కొట్లాడిన, ఈ సమస్యను వదిలిపెట్టను

- జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై ఈటల జన సంకల్ప యాత్ర
- ప్రజారోగ్యంతో ముడిపడిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి
- సమగ్ర డీపీఆర్ సిద్ధం చేయండి
- కేంద్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత నాది
- బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు
- చెత్తను సంపదగా మార్చే రీసైక్లింగ్ విధానాలపై దృష్టి పెట్టాలి
- రేపు జవహర్‌నగర్‌లో బహిరంగ సభ
- భారీగా తరలిరావాలని పిలుపు

2 లో

సైబర్ మోసాలకు బ్యాంకులే బాధ్యత

- ఖాతాదారుల సొమ్ముకు భరోసా
- బ్యాంకుల నిర్లక్ష్యంపై సుప్రీంకోర్టు సీరియస్
- డిజిటల్ అరెస్టు బాధితులకు ఊరట
- బ్యాంకుల తప్పిదంతో డబ్బు పోతే పరిహారం చెల్లించాల్సిందే
- అనుమానాస్పద లావాదేవీలకు తాత్కాలిక బ్రేక్
- మోసాలను ఆటోమేటిక్‌గా గుర్తించేలా చర్యలు

ప్రజా వాయిస్,న్యూఢిల్లీ: డిజిటల్ బ్యాంకింగ్,సైబర్ మోసాలు,డిజిటల్ అరెస్టులు,సామాన్యుల సొమ్ముకు భద్రత కరువవుతున్న వేళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకుల నిర్లక్ష్యం కారణంగా ఖాతాదారుల డబ్బు పోతే.. ఆ నష్టానికి బ్యాంకులే పరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. డిజిటల్ మోసాల బాధితులకు ఊరటనిచ్చేలా బ్యాంకింగ్ వ్యవస్థలో జవాబుదారీతనం పెంచాలని సూచించింది.

బ్యాంకుల నిర్లక్ష్యానికి మూల్యం తప్పదు.?

ఖాతాదారుల సొమ్ముకు రక్షణ కల్పించాల్సిన బ్యాంకులు, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడంలో విఫలమైతే బాధ్యత వహించాల్సిందేనన్న సంకేతాలను సుప్రీంకోర్టు ఇచ్చింది. డిజిటల్ మోసాల బారినపడి నగదు కోల్పోయిన బాధితులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితుల్లో ఈ ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మోసం జరిగాక కాదు.. ముందే అడ్డుకోవాలి

సైబర్ నేరగాళ్లు ఖాతాల్లోని

మిగతా 2లో

ఆరుగురు సీఎంలతోనే కొట్లాడిన, ఈ సమస్యను వదిలిపెట్టను

ప్రజా వాయిస్,మేడ్చల్: జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యపై పోరాటం ఆగదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఆరుగురు ముఖ్యమంత్రులతో పోరాడిన తనకు ఈ సమస్య పరిష్కారం అసాధ్యమేమీ కాదని ధీమా వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు బాధితులకు శాశ్వత పరిష్కారం లభించే వరకు వెనక్కి తగ్గేది లేదని ప్రకటించారు. సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ప్రజారోగ్య సమస్యగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

డీపీఆర్ సిద్ధం చేయండి.. నిధులు నేను తెస్తా..

డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించాలని ఈటల డిమాండ్ చేశారు. ప్రణాళిక సిద్ధం చేస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. చెత్త నిర్వహణలో ఆధునిక పద్ధతులు అవలంబించాలని, ఒక్క గ్రాము చెత్త కూడా వృథా కాకుండా రీసైక్లింగ్ చేసే విధానాలను అమలు చేయాలని సూచించారు.

బాధితుల పక్షాన జన సంకల్ప యాత్ర

డంపింగ్ యార్డు తరలింపును డిమాండ్ చేస్తూ ఈటల చేపట్టిన జన సంకల్ప యాత్ర మూడో రోజు కీసర నుంచి ప్రారంభమైంది. స్థానికులు, బాధితులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కీసరలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇతరులపై నిందలు వేయడం కోసం కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించవచ్చనే నమ్మకంతోనే పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.

బహిరంగ సభకు తరలిరండి

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు, స్థానికులు తమ సమస్యలను బలంగా వినిపించాలని ఈటల పిలుపునిచ్చారు. జవహర్‌నగర్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, స్థానికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

పెట్టుబడులు రెట్టింపు చేయండి.!

రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ అంశాలను వివరించారు.

మూడు రోజుల పాటు సదస్సు

తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వివరించేందుకు డిసెంబరు 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026' నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ సదస్సులో పాల్గొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు.కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఐఐ తెలంగాణ చైర్మన్ ఎం. గౌతమ్‌రెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్రా కె. ఎల్లా తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహం.. కడతేర్చిన కక్ష.!

ప్రజా వాయిస్, హైదరాబాద్/ రేవల్లి: కుటుంబ కలహాలు కక్షలకు దారితీశాయి.. ఆ కక్షలు దాడికి పురిగొల్పాయా చివరకు ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. ఇనుప రాడ్లు, బండరాళ్లతో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన లింగస్వామి.. హైదరాబాద్‌లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. ఈ నెల 14న అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ వివాదం నేపథ్యంలో జరిగిన ఈ దాడి వెనుక అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఫిర్యాదు నుంచి దాడి వరకు..

గ్రామస్తుల కథనం ప్రకారం.. భర్త తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని భార్య సింధు తన సోదరుడు శివకు చెప్పినట్లు సమాచారం. దీంతో ఆగ్రహానికి గురైన శివ తన ఇద్దరు స్నేహితులతో కలిసి రేవల్లికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అర్ధరాత్రి లింగస్వామిపై ఇనుప రాడ్లు, బండరాళ్లతో దాడి చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అనంతరం అతడి ద్విచక్రవాహనానికి నిప్పంటించి నిందితులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.

మృత్యువుతో పోరాడి..

దాడిలో లింగస్వామి తలతో పాటు శరీరంలోని పలు భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. తొలుత స్థానిక ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికీ, ప్రాణాలు కాపాడలేకపోయారు. బుధవారం సాయంత్రం అతడు మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

విచారణలో అసలు నిజాలేమిటి.?

ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేపట్టినట్లు సమాచారం. దాడిలో పాల్గొన్న వారి పాత్ర, ఘటనకు దారితీసిన పరిస్థితులు, ఇతర ఆధారాలపై ఆరా తీస్తున్నారు. మృతుడి భార్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు ప్రచారం జరుగుతున్నా, దీనిపై అధికారిక ధ్రువీకరణ రావాల్సి ఉంది.కుటుంబ సమస్యలు ఎంతటి తీవ్రతకు చేరినా హింస పరిష్కారం కాదు. ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు చివరకు ప్రాణనష్టానికి దారితీస్తాయనే విషయాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. దాడి వెనుక అసలు కారణాలు, బాధ్యుల పాత్రపై పోలీసుల దర్యాప్తు పూర్తయితేనే పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

పోలీసుల లాఠీలకు భయపడొద్దు

- ఢిల్లీ మార్చ్‌లో పాల్గొనండి.!
- ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసమే 'చలో ఢిల్లీ' ర్యాలీకి రాహుల్‌గాంధీ పిలుపు
- నవంబర్ 1న దేశ రాజధానిలో నిరసన ప్రదర్శన
- ఓటు చోరీని అడ్డుకోవడమే లక్ష్యం
- విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి
- భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడిని ప్రశ్నించాలని పిలుపు
- ఇది పార్టీ పోరాటం కాదు.. దేశ ప్రజాస్వామ్యం కోసం ఉద్యమం

ప్రజా వాయిస్,న్యూఢిల్లీ: ప్రజాస్వామ్య పరిరక్షణ.. రాజ్యాంగ స్ఫూర్తి నిలబెట్టడం.. ఓటు హక్కు పవిత్రతను కాపాడటం.. ఈ లక్ష్యాలతో నవంబర్ 1న దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ ర్యాలీ'లో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకను వినిపించేందుకు, తమ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా విడుదల చేసిన వీడియోలో ఆయన నిరసన ప్రదర్శన ఉద్దేశాలను వివరించారు.

పార్టీలకు అతీతంగా.. ప్రజాస్వామ్యం కోసం.!

ఈ ర్యాలీ ఏ ఒక్క రాజకీయ పార్టీకి పరిమితమైన కార్యక్రమం కాదని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. భారతదేశ ఆత్మను, ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవడమే దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఓటు చోరీని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెబుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల సంఘం వ్యవహార శైలిపై అసంతృప్తి ఉన్నవారు నిరసనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

హక్కుల కోసం గొంతెత్తండి.!

భావ ప్రకటనా స్వేచ్ఛ, వ్యక్తిగత ఆలోచనలు, జీవన విధానంపై దాడి జరుగుతోందని భావించే వారు మౌనంగా ఉండకుండా తమ గొంతుకను వినిపించాలని రాహుల్‌గాంధీ కోరారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు, నిరసన తెలిపే హక్కు కీలకమని పేర్కొంటూ.. పోలీసులు, లాఠీలకు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.

నిరసనకు సమీకరణపై దృష్టి

నవంబర్ 1న నిర్వహించనున్న ఈ ర్యాలీ ద్వారా ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. రాహుల్‌గాంధీ పిలుపుతో విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్యవాదులు ఎంతమేరకు స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం వంటి అంశాలు ఈ నిరసనలో ప్రధాన చర్చనీయాంశాలుగా నిలవనున్నాయి.

మాటల మంటకు క్షమాపణలతో ముగింపు.!

చెప్పారు.

రాజకీయ విమర్శలపై చర్చ

రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేసే క్రమంలో వ్యక్తిగత అంశాలు ప్రస్తావనకు రావడం.. ఆ తర్వాత వాటిపై వివరణలు, క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితులు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై గతంలో చేసిన వ్యాఖ్యల విషయంలో కొండా సురేఖ తన వైఖరిని స్పష్టం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే మాట్లాడానని, కేటీఆర్ కుటుంబాన్ని బాధపెట్టే ఉద్దేశం లేదని పేర్కొంటూ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

క్షమాపణలతో కొలిక్కి రానున్న వివాదం.?

ప్రజా వాయిస్,హైదరాబాద్: రాజకీయ విమర్శల హద్దులు దాటితే పరిణామాలు ఎలా ఉంటాయో చెప్పే మరో ఉదంతం తెరపైకి వచ్చింది. రెండేళ్ల క్రితం తనపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ నాయకురాలు, మాజీ మంత్రి కొండా సురేఖ బహిరంగ క్షమాపణలు చెప్పడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. నిజం ఎప్పటికైనా నిలకడ మీదనే తేలుతుందని వ్యాఖ్యానించారు. గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు సురేఖ క్షమాపణలు చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. ఇప్పటికే ఓ పత్రిక క్షమాపణలు చెప్పిందని, ఇప్పుడు ఈ మేడమ్ కూడా క్షమాపణలు చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే ఆమె ఏం చెప్పారో ఇంకా పూర్తిగా పరిశీలించలేదని, వివరాలు చూసిన తర్వాత తమ లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

'తప్పు ఆరోపణలకు సారీ తప్పదు'

తనపై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో క్షమాపణలు చెప్పక తప్పదని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఫార్ములా–ఈ రేస్, విద్యుత్ కుంభకోణం పేరుతో అసత్య ప్రచారాలు చేస్తున్న వారంతా త్వరలోనే పశ్చాత్తాపంతో సారీలు చెప్తారని వ్యాఖ్యానించారు. రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించిన వారిపై న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామన్న సంకేతాలిచ్చారు

ఎక్స్ వేదికగా సురేఖ క్షమాపణ

మరోవైపు, కేటీఆర్‌పై గతంలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి కొండా సురేఖ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా బహిరంగ క్షమాపణలు తెలిపారు. అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలో ఆ వ్యాఖ్యలు చేశానని, ఉద్దేశపూర్వకంగా మాట్లాడలేదని వివరించారు.కేటీఆర్‌ను కానీ, ఆయన కుటుంబాన్ని కానీ బాధపెట్టాలనే దురుద్దేశం తనకు లేదని, వారి ప్రతిష్టకు భంగం కలిగించాలనే ఆలోచన కూడా లేదని స్పష్టం చేశారు.

న్యాయపరమైన చర్యలపై ఉత్కంఠ

సురేఖ క్షమాపణలతో వివాదం ముగుస్తుందా? లేక కేటీఆర్ న్యాయపరమైన చర్యలకు ముందుకు వెళ్తారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. క్షమాపణల పూర్తి వివరాలను పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. రాజకీయ విమర్శలు, వ్యక్తిగత ఆరోపణల మధ్య ఈ పరిణామం మరోసారి చర్చకు దారితీసింది.

సైబర్ మోసాలకు బ్యాంకులే బాధ్యత

మొదటి పేజీ తరువాయి

సొమ్మును క్షణాల్లో మాయం చేస్తున్న నేపథ్యంలో బ్యాంకులు అప్రమత్తంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు సూచించింది. అనుమానాస్పద, అనవసర లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. మోసపూరిత లావాదేవీలను ఆటోమేటిక్‌గా గుర్తించే వ్యవస్థలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. మోసం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ముందుగానే అడ్డుకునే చర్యలు చేపట్టడం అవసరమని పేర్కొంది.

ఆర్బీఐకి బాధ్యతల గుర్తుచూపు

బ్యాంకులు ఖాతాదారుల పట్ల మరింత జవాబుదారీతనంతో వ్యవహరించేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. డిజిటల్ మోసాల నియంత్రణకు పటిష్టమైన వ్యవస్థలు ఏర్పాటు చేయడంతో పాటు, ఖాతాదారుల సొమ్ముకు భద్రత కల్పించే విధానాలను అమలు చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది.

బాధితులకు ఊరట.. బ్యాంకులకు హెచ్చరిక

డిజిటల్ అరెస్టుల పేరుతో భయపెట్టి నగదు దోచుకుంటున్న సైబర్ నేరగాళ్ల వల్ల బాధితులు తీవ్రంగా నష్టపోతున్నారు. బ్యాంకుల నిర్లక్ష్యం కూడా తోడైతే బాధితులకు న్యాయం జరగడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలు బాధితులకు ఊరట నివ్వడంతో పాటు బ్యాంకులకు హెచ్చరికగా నిలుస్తున్నాయి. ఖాతాదారుల సొమ్ముకు భద్రత కల్పించడం బ్యాంకుల బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరిస్తే పరిహారం చెల్లించాల్సి వస్తుందని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

మియాపూర్ భూములపై 'సుప్రీం' ముద్ర.!

ప్రజా వాయిస్,శేరిలింగంపల్లి: హైదరాబాద్ శివారులోని మియాపూర్ భూముల వివాదంలో ప్రభుత్వానికి కీలక విజయం లభించింది. వందల ఎకరాల భూములపై హక్కులు తమవేనంటూ ప్రైవేటు వ్యక్తులు సాగించిన న్యాయపోరాటానికి సుప్రీంకోర్టు తీర్పుతో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101లో ఉన్న మొత్తం 550.39 ఎకరాలు ప్రభుత్వ భూములేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రైవేటు వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేసింది.

వందల ఎకరాలపై హక్కుల పోరు

మియాపూర్‌లోని సర్వే నంబర్ 100లో 277.05 ఎకరాలు, సర్వే నంబర్ 101లో 273.34 ఎకరాల భూములపై కొందరు ప్రైవేటు వ్యక్తులు యాజమాన్య హక్కులు కోరారు. ఈ భూములు తమవేనంటూ ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్–1982 కింద ఏర్పాటైన ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. కేసును విచారించిన ప్రత్యేక కోర్టు 1997 డిసెంబర్ 31న సదరు వ్యక్తులను భూ కబ్జాదారులుగా నిర్ధారిస్తూ తీర్పు ఇచ్చింది.

వరుసగా ఎదురుదెబ్బలు

ప్రత్యేక కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ప్రైవేటు వ్యక్తులు అప్పటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పది రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. అయితే 2003 ఏప్రిల్ 16న హైకోర్టు ఆ పిటిషన్లను కొట్టివేసింది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎస్ఎల్‌పీ నంబర్ 14917/2003తో పాటు మరో 19 ప్రత్యేక పిటిషన్లు దాఖలు చేసి న్యాయపోరాటాన్ని కొనసాగించారు.

ప్రభుత్వ వాదనలకు బలం

సుప్రీంకోర్టులో ఈ కేసుల విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. కేసులోని అంశాలను పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం ప్రైవేటు వ్యక్తుల అప్పీళ్లను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో సర్వే నంబర్లు 100, 101లోని భూములపై ప్రభుత్వ వాదనకు న్యాయపరమైన బలం చేకూరింది. మియాపూర్ భూముల వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు కీలక పరిణామంగా నిలిచింది.

రేషన్ బియ్యంపై రైస్ మాఫియా కన్ను..!

మొదటి పేజీ తరువాయి

భారీగా పెరగడంతో ఈ అక్రమ దందా మరింత జోరందుకున్నట్లు తెలుస్తోంది. రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి కిలో రూ.80 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది.

25 కిలోల బ్యాగులో 22 కిలోలే

రైస్ డిపోల్లో మరో మోసం కూడా బయటపడింది. బియ్యం సంచులపై 25 కిలోలుగా ముద్రించి ఉండగా.. వాస్తవంగా 22 కిలోల బియ్యమే ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంటే ఒక్కో బ్యాగులో మూడు కిలోల బియ్యం తక్కువగా ఉంటున్నాయి. పెద్ద మొత్తంలో బియ్యం వ్యాపారం జరిగే డిపోల్లో ఈ తేడా ఎంతటి అక్రమాలకు దారితీస్తుందో అర్థం చేసుకోవచ్చు. ప్యాకింగ్ సమయంలోనే తక్కువ బియ్యం నింపుతున్నారా? లేక మరేదైనా కారణమా? అన్నది సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది.

లైసెన్సులు లేకుండానే డిపోల నిర్వహణ

కర్మన్‌ఘాట్ పరిసరాల్లోని పలు రైస్ డిపోల్లో ట్రేడ్ లైసెన్స్ లేకుండానే వ్యాపారం నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, వాటిని పాలిష్ చేసి బ్రాండెడ్ పేర్లతో విక్రయించడం, తూకాల్లోనూ మోసాలకు పాల్పడుతున్న వ్యవహారంపై అధికారులు దృష్టి సారించారు.

దాడులతో బయటపడిన అక్రమాలు

కర్మన్‌ఘాట్ పరిసరాల్లో నిర్వహించిన తనిఖీల్లో ఇలాంటి విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చినట్లు ఏసీపీ రవీందర్ రెడ్డి వెల్లడించారు. రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్నబియ్యం పేరుతో విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ అక్రమ దందా వెనుక ఉన్న వ్యాపారులు, రేషన్ బియ్యం సరఫరా చేస్తున్న వ్యక్తుల వివరాలపై విచారణ కొనసాగాల్సి ఉంది.ప్రభుత్వం పేదలకు అందించే బియ్యం పక్కదారి పడుతుండటం.. మరోవైపు అదే బియ్యం బ్రాండెడ్ పేర్లతో అధిక ధరలకు విక్రయిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసి, పేదల బియ్యం పేదలకే అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

- జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శాంతిలత
- బృంగి జూనియర్ కళాశాలలో పోక్సో చట్టంపై అవగాహన

ప్రజావాయిస్/వికారాబాద్: జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వికారాబాద్ ఆధ్వర్యంలో, సురక్షిత్ బచ్పన్ అభియాన్‌లో భాగంగా ఏసిఆర్ బృంగి జూనియర్ కళాశాలలో గురువారం పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శాంతిలత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. బాలలపై లైంగిక వేధింపులు, దాడులకు పాల్పడే వారిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని వివరించారు.విద్యార్థులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం. శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ కుమారస్వామి శివప్రసాద్, ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదావరి నది గడ్డ... అక్రమ చీకటి టేకి దుంగల స్మగ్లింగ్ అడ్డ!

- రోజువారీగా వంద దుంగలు సప్లై చేస్తున్న పుష్ప రాజులు
- అంతర్గత సహకారం అందిస్తూ పూర్తి స్వేచ్ఛ కలిగిస్తున్న కాంగ్రెస్ నాయకులు
- ఫారెస్ట్ అధికారులకు వాటాలు ఉన్నాయంటూ అహంకారం చూపించిన స్మగ్లింగ్ పుష్పరాజ్

ప్రజా వాయిస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్రంలో పుష్ప సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమా మొత్తం ఎర్రచందనం అక్రమ రవాణా చుట్టూ తిరిగింది. తమిళనాడు అడవి ప్రాంతాల్లో స్మగ్లింగ్ తీరుకు అద్దం పట్టింది. అదే సినిమా తరహాలో తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ఛత్తీస్గఢ్ అరణ్యంలోను పుష్ప రాజ్ లకు ఎదురులేకుండా పోయింది. అడవి ప్రాంతాల్లో యువకులు ముఠాలుగా ఏర్పడడంతో కలప తెలంగాణ సరిహద్దులు దాటుతోంది.. గోదావరి పరివాహ జలమార్గం అడ్డగా చీకటి మాటున దందా గుట్టుగా సాగుతుంది. అవినీతి ఫారెస్టు అధికారులు స్మగ్లర్లతో అంతర్గత ఒప్పందాలు చేసుకోవడం. వలన అక్రమార్కులకు కాసుల పంట పండుతుంది . పొరుగు రాష్ట్ర, టేకి కలప స్మగ్లింగ్ పై ప్రజా వాయిస్ ప్రత్యేక కథనం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మణుగూరు మండలాల్లో గోదావరి నది తీరాన కలప స్మగ్లింగ్ మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్టుగానే కొనసాగుతుంది. మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామంలో కొంతమంది టేకి దొంగల స్మగ్లింగ్ పుష్ప రాజ్ లు అధికార పార్టీ కాంగ్రెస్ నేతలతో చేతులు కలిపి. గోదావరి నది తీరాన టేకు కలప దుంగలు స్మగ్లింగ్ చేస్తున్నట్లు ప్రజా వాయిస్ మీడియా కెమెరాకు చిక్కింది. గోదావరి నది తీరాన వెలిసిన శివాలయం సాక్షిగా జాలారి వృత్తిలో ఉన్న ఇద్దరు వ్యక్తులు.మరో వ్యక్తి స్మగ్లింగ్ వ్యాపారమే జీవన ఉపాధిగా మార్చుకోవడం. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో పుష్ప రాజ్ ల వద్ద లభించే నాణ్యమైన టేకు నిలువలను. తక్కువ ధరలకు కొనుగోలు చెయ్యడం. చీకటి మార్గాన టేకు దుంగలు గోదావరి నది తీరానికి చేర్చడం తదుపరి వందల సంఖ్యలో టేకు దుంగలు గోదావరి నీటి మార్గాన పినపాక మండలంలోని భూపతిరావుపేట,చింతల బయ్యారం, మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం, కొండాయిగూడెం, మల్లెమల్లెపల్లి గోదావరి నది ఒడ్డున దాచిపెట్టడం, కలప కులవృత్తుల వేపారస్తులకు, విక్రయాలు జరుగుతూ లక్షల రూపాయలు నేటి సాంప్రదాయంగా మారిన. పినపాక మణుగూరు మండలాల్లో విధులు నిర్వహించే ఫారెస్ట్ అధికారులు కళ్ళకు గంతలు కట్టుకున్నట్టు నటించడం గమనార్హం?

గోదావరి మార్గాన టేకు దుంగల వ్యాపారం గుర్తించేది ఎవరు...

పొరుగు రాష్ట్రంలో టేకు కలప తక్కువ ధరలకే అక్రమార్కులు కేజీ చేజిక్కించుకుంటున్నారు. నాలుగు నుంచి ఎనిమిది అడుగుల పొడవు తొమ్మిది నుండి పన్నెండు వెడల్పు గల టేకు దుంగలను.. నాలుగు వేల నుంచి ఏడు వేల వరకు కొనుగోలు చేస్తున్నారు.. ఆ కలపను. వెంకటాపురం అడవి కేంద్రంలో ఏదిర సెక్షన్ లో విస్తరించి ఉన్న యాకన్నగూడెం, కొండాపురం, రామాపురం, గోదావరి పర్రెల ప్రాంతాల మీదగా పడవలపై నేటి మార్గాన భూపతిరావుపేట, బయ్యారం, సాంబాయిగూడెం, రామానుజ వారం, మణుగూరు అశ్వాపురం రహస్యంగా చేర్చుకున్నారు. అక్కడ ఒక్క టేకు దుంగను 12 వేల నుంచి 20 వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో రాత్రి సమయాల్లో రహస్య ట్రాక్టర్, డీసీఎం, మినీ ట్రాలీ, ద్వారా. కులవృత్తులు చేసే, వడ్రంగి యువకులకు సప్లై చేస్తూ రోజువారీగా లక్షల రూపాయలు సంపాదించిన. పినపాక మణుగూరు ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారులు టేకు దొంగల స్మగ్లింగ్ మాకు సంబంధం లేదు అన్నట్టు వ్యవహరించడం. పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా పినపాక డివిజన్ ఫారెస్ట్ అధికారి స్పందించి గోదావరి నది తీరాన జరిగే టేకు దొంగల స్మగ్లింగ్ గుర్తిస్తారా!? లేదంటే మాకు సంబంధమే లేదు అది పక్క రాష్ట్ర కలప అంటూ మౌనం పాటిస్తారా అనేది వేచి చూడాలి మరి...

భువనగిరి రైతుబజార్‌పై అధికారుల పర్యవేక్షణ కరువు!

- షాపుల మధ్య సమన్వయం లేక ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు
- కనీస సౌకర్యాలు లేక వినియోగదారుల అవస్థలు

ప్రజా వాయిస్ / యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతుబజార్‌లో నిర్వహణ లోపాలు ఉన్నాయంటూ వ్యాపారులు, వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుబజార్‌లో షాపుల ముందు నిర్ణయించిన బార్డర్ లైన్లను పాటించకుండా, కొందరు వ్యాపారులు తమకు నచ్చిన విధంగా కూరగాయలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వినియోగదారులు నడవడానికి కూడా సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.

ముందు షాపుల విస్తరణతో వెనుక షాపులకు నష్టం?

ముందువైపు ఉన్న షాపుల వ్యాపారులు కూరగాయలను విస్తరించి పెట్టడంతో వెనుకవైపు ఉన్న షాపులకు కస్టమర్లు రావడం లేదని కొందరు వ్యాపారులు వాపోతున్నారు. షాపుల మధ్య సమానమైన స్థలం, క్రమబద్ధమైన విక్రయాలకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్యల కారణంగా వ్యాపారుల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొంటున్నారు.

నెలకు అద్దెల వసూళ్లు.. నిర్వహణ మాత్రం ఎక్కడ?

షాపులకు నెలకు సుమారు రూ.700 వరకు అద్దె వసూలు చేస్తున్నప్పటికీ, రైతుబజార్‌లో తగిన నిర్వహణ కనిపించడం లేదని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. వినియోగదారులకు తాగునీరు, పార్కింగ్ వంటి కనీస సదుపాయాలు అందుబాటులో లేవని ఆరోపిస్తున్నారు. బజార్‌లో పరిశుభ్రత, షాపుల క్రమబద్ధీకరణ, మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. రైతుబజార్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన ఎస్టేట్ ఆఫీసర్ సాయికుమార్ తమకు అందుబాటులో ఉండడం లేదని కొందరు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. గతంలో అధికారులు రైతుబజార్‌లోనే ఉండి సమస్యలను పరిష్కరించేవారని, ప్రస్తుతం తమ సమస్యలు పట్టించుకునేవారు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంబంధిత అధికారులు స్పందించాలి.

భువనగిరి రైతుబజార్‌లో షాపుల బార్డర్ లైన్లను కచ్చితంగా అమలు చేయడం, వినియోగదారులు సులభంగా నడిచేలా మార్గాలను ఖాళీగా ఉంచడం, తాగునీరు–పార్కింగ్ సదుపాయాలు కల్పించడం, వ్యాపారుల సమస్యలను పరిష్కరించడం వంటి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కాంగ్రెస్‌లో కష్టపడ్డ కార్యకర్తలకు అన్యాయం

- ఎంపీ కార్యక్రమానికి హాజరైతే సస్పెండ్ చేస్తారా?
- కొయ్యూర్ ఉపసర్పంచ్ లకావత్ సవేందర్ ఆవేదన

ప్రజా వాయిస్ మలహర్ రావు..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలం కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కోసం గత 20 ఏళ్లుగా జెండా మోస్తూ, పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసిన తమను, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని మల్హార్ మండలం కొయ్యూర్ ఉపసర్పంచ్ లకావత్ సవేందర్ ప్రశ్నించారు. పార్టీ నుంచి తమను సస్పెండ్ చేయడాన్ని ఆయనతో పాటు బాధిత కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు.ఇటీవల కొయ్యూర్ గ్రామంలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైనందుకే తమపై సస్పెన్షన్ వేటు వేశారని బాధితులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఉపసర్పంచ్ లకావత్ సవేందర్, వార్డు సభ్యులు లకావత్ లక్ష్మి, తిరుపతి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖలీంపై పార్టీ సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు ప్రకటించారు.ఎంపీ కార్యక్రమానికి హాజరైతే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినట్లేనా..ప్రజాప్రతినిధిగా ఉన్న ఎంపీ పాల్గొన్న కార్యక్రమానికి హాజరు కావడంలో తప్పేముందని సస్పెన్షన్‌కు గురైన కార్యకర్తలు ప్రశ్నించారు. గతంలో పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేసిన తమకు, ప్రస్తుతం ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని ఆరోపించారు.అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలపై ముందస్తు నోటీసులు ఇవ్వకుండా సస్పెన్షన్ చర్యలు తీసుకోవడం సరికాదని వారు పేర్కొన్నారు. తమను సస్పెండ్ చేసే అధికారం ఎవరూ ఇచ్చారని, ఏ కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నారో పార్టీ నాయకత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సొంత పార్టీకి చెందిన ఎంపీ కార్యక్రమానికి హాజరుకావడం తప్పా? అని ప్రశ్నించిన బాధిత కార్యకర్తలు, తమపై తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయంపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వాన్ని కలిసి వివరాలు తెలియజేస్తామని వెల్లడించారు.

శ్రీ మల్లికార్జున ఆటోమొబైల్స్ లో భారీ దోపిడి

- ఎంఆర్పీ లేకుండా ఇష్టారాజ్యంగా రేట్లు
- ఎమ్మార్పీ రేట్లపై 80% అధిక వసూలు.
- కస్టమర్ల జేబులకు చిల్లు..

ప్రజా వాయిస్ / యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఆటోమొబైల్స్‌పై వినియోగదారులు పలు ఆరోపణలు చేస్తున్నారు. ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్‌పై ఉన్న ఎంఆర్పీ వివరాలను తొలగించి, తమకు నచ్చిన విధంగా ధరలు నిర్ణయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పోస్టర్‌లో చూపించిన వివరాల ప్రకారం.. మారుతి సుజుకి కారుకు సంబంధించిన ఒక డోర్ హ్యాండిల్ ప్యాకింగ్‌పై ఎంఆర్పీ రూ.740గా ఉన్నప్పటికీ, వినియోగదారుడి నుంచి రూ.1,350 వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో అసలు ధరకు, విక్రయ ధరకు మధ్య భారీ వ్యత్యాసం ఎందుకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అదేవిధంగా షాపులో విక్రయిస్తున్న కార్ డెకర్లు, ఆటోమొబైల్ పార్ట్స్, ఆయిల్స్, యాక్సెసరీస్ తదితర ఉత్పత్తులపై ధరల విషయంలోనూ పారదర్శకత పాటించడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కొన్ని ఉత్పత్తులపై ఎంఆర్పీ స్టిక్కర్లు కనిపించకుండా ఉండటం అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొంటున్నారు."ఎంఆర్పీ ఎంత? అసలు ధర ఎంత? వినియోగదారుడి నుంచి ఎంత వసూలు చేస్తున్నారు?" అనే అంశాలపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత తూనికలు–కొలతలు, పౌరసరఫరాలు/వినియోగదారుల వ్యవహారాల అధికారులు విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.ఇంతకీ శ్రీ మల్లికార్జున ఆటోమొబైల్స్‌లో స్పేర్ పార్ట్స్‌కు ధరలు ఎలా నిర్ణయిస్తున్నారు? ఎంఆర్పీ కంటే అధికంగా వసూలు చేస్తున్నారా? అధికారుల తనిఖీలు ఎప్పుడు? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది.

పట్టభద్రుల ఓటరు నమోదుపై టీఆర్‌పీ ప్రత్యేక దృష్టి

- డిగ్రీ కళాశాల లెక్చరర్లను కలిసిన టీఆర్ పీ జిల్లా నాయకులు
- అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదు చేసుకోవాలి

ప్రజా వాయిస్ వనపర్తి/రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల హైదరాబాదు- రంగారెడ్డి-మహబూబ్నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో నేపథ్యంలో పట్టభద్రులందరూ ఓటరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) వనపర్తి జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యావంతులు లెక్చరర్‌లను కలిసి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించి, పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా టీఆర్‌పీ వనపర్తి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. "విద్యావంతుల గొంతుక చట్టసభల్లో బలంగా వినిపించాలంటే అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదు చేసుకోవాలి. విద్యార్థి దశలో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తమ అర్హతను పరిశీలించుకుని, గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుకు ముందుకు రావాలి. ఓటు హక్కు ప్రజాస్వామ్యం కల్పించిన శక్తివంతమైన హక్కు. ఆ హక్కును వినియోగించుకోవడానికి ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యం" అని పేర్కొన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన పట్టభద్రులు, నిరుద్యోగ యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యావంతుల సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగాల భర్తీ, సామాజిక న్యాయం, బహుజనుల రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను ప్రజాస్వామ్యబద్ధంగా వినిపించేందుకు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.ఓటు నమోదు చేసుకోకపోతే అర్హత ఉన్నప్పటికీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవచ్చు. అందుకే ప్రతి డిగ్రీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యావంతులు తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు గురించి అవగాహన కల్పించాలి. ముఖ్యంగా డిగ్రీ పూర్తి చేసిన యువత ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలి" అని జిల్లా అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో విద్యావంతులు, నిరుద్యోగులు, బహుజన వర్గాల హక్కుల కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో టీఆర్‌పీ వనపర్తి జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాలరాజ్ సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి స్వామి, వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షుడు రవి కుమార్, గోపాల్పేట మండల అధ్యక్షులు కేతేపల్లి యాదగిరి(శివ) ,వివిధ మండలాల నాయకులు బొల్లెద్దుల నరసింహ, శ్రీనివాసులు, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

- శివాయిపల్లిలో పకడ్బందీగా 'సమగ్ర సర్వే' సన్నాహాలు!
- ప్రభుత్వ ప్రతిష్టాత్మక భూ సర్వేపై శివాయిపల్లిలో రెవెన్యూ అధికారుల గ్రామసభ
- దిశానిర్దేశం చేసిన మెదక్ ఆర్డీవో రమాదేవి, సర్వే ఏడీ కిషన్, తహసీల్దార్ నారాయణ
- ఆధునిక సాంకేతికతతో పక్కాగా హద్దుల నిర్ధారణ.. రైతులకు పూర్తి భరోసా
- అంగుళం తేడా లేకుండా కొలతలు..
- అధికారులకు సహకరించాలని పట్టాదారులకు విజ్ఞప్తి

ప్రజా వాయిస్ పెద్దశంకరంపేట: గ్రామాల్లో ఏళ్లుగా రగులుతున్న భూ వివాదాలు, సరిహద్దు తగాదాలకు శాశ్వత చెక్ పెట్టేందుకు రెవెన్యూ యంత్రాంగం సన్నద్ధమైంది. కాగితాల్లో ఉన్న లెక్కలకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను తొలగించి, ప్రతి గుంటకూ కచ్చితమైన లెక్క తేల్చేందుకు ఉద్దేశించిన 'సమగ్ర భూ సర్వే' దిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు పెద్దశంకరంపేట మండల యంత్రాంగం క్షేత్రస్థాయిలోకి దిగింది.ఇందులో భాగంగా గురువారం (అక్టోబర్ 29న) మండలంలోని శివాయిపల్లి గ్రామంలో రెవెన్యూ, సర్వే శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సదస్సుకు మెదక్ ఆర్డీవో కె. రమాదేవి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ఏ. కిషన్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు సర్వే విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. తహసీల్దార్ సి. నారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ సభలో.. భూ సర్వే ప్రాముఖ్యతను, భవిష్యత్తులో రైతులకు కలిగే ప్రయోజనాలను అధికారులు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సర్వేయర్ అజీమ్, మండల గిర్దావర్ ఎన్. నాగరాజు, సర్వేయర్ నాగరాణి, శివాయిపల్లి గ్రామ రైతులు, పట్టాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అసలేంటీ సమగ్ర భూ సర్వే? భవిష్యత్తులో లాభమేంటి?

సాధారణంగా పల్లెల్లో ఒకరి భూమి మరొకరి పేరు మీద నమోదు కావడం, కొలతల్లో వ్యత్యాసాలతో అన్నదమ్ముల మధ్య, ఇరుగుపొరుగు రైతుల మధ్య నిత్యం కయ్యాలు, పంచాయితీలు జరుగుతుంటాయి. వీటన్నింటికీ శాశ్వత ముగింపు పలకడమే ఈ సమగ్ర సర్వే ప్రధాన ఉద్దేశం. దశాబ్దాల క్రితం నాటి గొలుసు కొలతలకు పూర్తిగా స్వస్తి పలికి.. అత్యాధునిక జీపీఎస్ (GPS), రోవర్లు, డ్రోన్ల సహాయంతో అంగుళం కూడా తేడా రాకుండా కచ్చితమైన కొలతలతో భూములను సర్వే చేస్తారు.సర్వే పూర్తయ్యాక ప్రతి కమతానికి (సర్వే నంబర్‌కు) నిర్దిష్టమైన పక్కా హద్దురాళ్లను పాతించి, శాటిలైట్ సాయంతో డిజిటల్ మ్యాపింగ్ చేస్తారు. దీనివల్ల భూ రికార్డుల ప్రక్షాళన జరిగి, ఏళ్ల తరబడి రెవెన్యూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ పంచాయితీలు, భూ కబ్జా బెదదలు దాదాపుగా కనుమరుగవుతాయి. భూ క్రయవిక్రయాలు సైతం ఎవరి ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా మారతాయి. నిజమైన రైతులకు తమ భూమిపై పూర్తి భరోసా దక్కుతుంది. ఇంతటి అత్యంత కీలకమైన, చారిత్రాత్మక ఘట్టంలో రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా, పారదర్శకంగా తమ భూ వివరాలు నమోదు చేసుకుని అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ నారాయణ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

కోర్టు ఆదేశాలకే సవాల్

- ప్రభుత్వ స్థలంలో అదనపు అంతస్తులు
- సర్వే నంబర్ 43లో నిర్మాణాలపై వివాదం
- న్యాయస్థానం ఆదేశాలున్నా లెక్కలేదా.?
- యజమాని బరితెగింపునకు రెవిన్యూ,టౌన్ ప్లానింగ్ అధికారుల అలసత్వం తోడైందా.?

ప్రజావాయిస్// రాజేంద్రనగర్: కోర్టు ఆదేశాలు బేఖాతర్. ప్రభుత్వ స్థలంలో అదనపు నిర్మాణాల ఆరోపణలు. అయినా టౌన్ ప్లానింగ్ అధికారుల నుంచి చర్యలు శూన్యం.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగిర్ సాయి బాలాజీ నగర్‌లో సర్వే నంబర్ 43లోని పాత భవనంపై అదనపు అంతస్తుల నిర్మాణం వివాదాస్పదంగా మారింది. గతంలో ఉన్న భవనం యథాతథంగా ఉండాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినప్పటికీ,అదనపు నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.కోర్టు ఆదేశాలకే విలువ లేకపోతే, చట్టాన్ని గౌరవించేది ఎవరు.? ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలపై వివాదం కొనసాగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

యజమాని ధీమా వెనుక అధికారుల మౌనమేనా?

నిర్మాణాలపై వివాదం,కోర్టు ఆదేశాలు ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, అధికారులు మౌనం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనల ఉల్లంఘన జరిగితే అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిశ్శబ్దంగా ఉంటే అక్రమ నిర్మాణదారులకు అడ్డూ అదుపూ లేకుండా పోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.సర్వే నంబర్ 43లోని స్థల హక్కులు,భవన అనుమతులు,కోర్టు ఉత్తర్వుల పరిధి,ప్రస్తుత నిర్మాణాలపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలి.కోర్టు ఆదేశాల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించడంతో పాటు న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే.ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారా.? లేక ఫిర్యాదులు,ఆదేశాలు కాగితాలకే పరిమితం చేస్తారా.? సర్వే నంబర్ 43 వ్యవహారంలో అధికారుల తదుపరి చర్యలపై స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అనంత రామ రైస్ ఇండస్ట్రీస్ అక్రమాలపై విచారణ జరపాలి!

- నిబంధనలు తుంగలో తొక్కి మిల్లు నిర్మాణం
- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్న గొల్లపల్లి రైతులు, సామాజిక సేవ కార్యకర్తలు
- నక్షా దారిని సైతం వదలకుండా ఆక్రమించి మిల్లు గోడల నిర్మాణం
- మిషన్ భగీరథ పైప్ లైన్ ను ఇష్టారాజ్యంగా తొలగించిన యాజమాన్యం
- కలుషితమవుతున్న గొల్లపల్లి చెరువు
- పర్యావరణానికి మరియు పంట భూములకు తీవ్ర ముప్పు కాలుష్య నివారణ బోర్డు, ఎమ్మార్వో లను మేనేజ్ చేసిన యాజమాన్యం?
- అధికారుల తీరుపై రైతుల అనుమానాలు
- కలెక్టర్ స్పందించి క్షేత్రస్థాయి విచారణ జరపాలని డిమాండ్.

ప్రజా వాయిస్ /దేవరుప్పుల జనగామ జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామ శివారులో వెలిసిన 'అనంత రామ రైస్ ఇండస్ట్రీస్' అవకతవకలపై, నిబంధనల ఉల్లంఘనల పై ఉన్నత స్థాయి విచారణ జరపాలని గొల్లపల్లి గ్రామ ప్రజలు, రైతులు మరియు సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. మిల్లు ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు పలు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని, స్థానిక అధికారుల అండదండలతోనే యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని గ్రామస్థులు మండిపడుతున్నారు.

నక్షా దారి మాయం.. భగీరథ పైప్ లైన్ ధ్వంసం!

గొల్లపల్లి గ్రామానికి వెళ్లే ప్రభుత్వ రికార్డుల్లోని 'నక్షా దారి'ని సైతం లెక్కచేయకుండా యాజమాన్యం ఆక్రమించి, అక్కడ మిల్లు గోడలను నిర్మించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, గతంలో ఈ రైస్ మిల్ ముందు భాగం నుండి వెళ్లే ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'మిషన్ భగీరథ' త్రాగునీటి పైప్ లైన్‌ను సైతం తమ స్వార్థం కోసం యాజమాన్యం అడ్డగోలుగా తొలగించింది. ప్రభుత్వ ఆస్తులను, దారులను ధ్వంసం చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న మతలబు ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

చెరువు కల్తీ మయం – పర్యావరణానికి తీవ్ర ముప్పు!

రైస్ మిల్లు నుండి వస్తున్న రసాయన వ్యర్థాలు చుట్టుపక్కల ఉన్న పంట పొలాలకు శాపంగా మారాయి. పైకి ఇంకుడు గుంతల ద్వారా వ్యర్థాలను భూమిలోకి పంపుతున్నట్లు యాజమాన్యం కలరింగ్ ఇస్తున్నప్పటికీ, అంతర్గతంగా ఆ కెమికల్ నీరు పక్కనే ఉన్న పంట పొలాల్లోకి చేరుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల గొల్లపల్లి చెరువు నీరు పూర్తిగా కల్తీ మయంగా మారి పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. పశువులు ఆ నీటిని తాగి రోగాల బారిన పడుతున్నాయని, పంట భూములు చవిటి నేలలు గా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులను మేనేజ్ చేసిన యాజమాన్యం?

గతంలో ఈ అక్రమాలు, అవకతవకలపై గొల్లపల్లి గ్రామ రైతులు మరియు పలువురు సామాజిక కార్యకర్తలు స్థానిక ఎమ్మార్వో (MRO) కార్యాలయం లోనూ, అటు కాలుష్య నివారణ బోర్డు (Pollution Control Board) అధికారులకు స్పష్టమైన ఆధారాలతో ఫిర్యాదులు చేశారు. అయితే, సదరు అధికారులు మిల్లు పై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అధికారులను మిల్లు యాజమాన్యం పూర్తిగా మేనేజ్ చేయడం వల్లే ఈ అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని సామాజిక కార్యకర్తలు మరియు రైతులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఫిర్యాదు చేయనున్న రైతులు!

స్థానిక అధికారుల తీరుపై నమ్మకం కోల్పోయిన రైతులు, సామాజిక కార్యకర్తలు మిల్లు అక్రమాలపై ఒక సమగ్ర నివేదికతో జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు విన్నవించేందుకు సిద్ధమయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన పనులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపించి నిజ నిజాలు తేల్చాలని, రైతులకు న్యాయం చేయాలని గొల్లపల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా వాయిస్ ఎఫెక్ట్..

- ప్రజా వాయిస్ కథానానికి దిగివచ్చిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు
- జహీరాబాద్ లో పలు దుకాణాల లో అధికారులు తనిఖీలు
- పత్తాలేని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనే శీర్షికపై స్పందించిన అధికారులు
- ప్రజా వాయిస్ కు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు

ప్రజా వాయిస్

పత్తాలేని ఫుడ్ ఇన్స్పెక్టర్..!

- తనిఖీలు చర్యలు శూన్యం
- టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ హోటళ్లు,రెస్టారెంట్లు, ధాబాలలో నాణ్యతలేని కల్తీ తిను విక్రయాలు..
- పట్టించుకోని అధికారులు..

ప్రజా వాయిస్ జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో పత్తా లేని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనే వార్త శీర్షిక కథనాన్ని ప్రజా వాయిస్ పత్రికలో ప్రచురించింది. వెంటనే స్పందించిన అధికారులు గురువారం నాడు పలు హోటళ్లు, దుకాణాలలో ఫుడ్ సేఫ్టీ జహీరాబాద్ ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ నేతృత్వంలో పలు హోటళ్లు, దుకాణాలు తనిఖీలు చేయడం జరిగింది..విచ్చలవిడి నాణ్యత లేని కల్తీ తిను విక్రయాలు , అపరిశుభ్రత లేకుండా ఆహారం పదార్థాలు అధికంగా అమ్ముతున్న దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహించి పరిశీలించడం జరిగింది. జహీరాబాద్ ప్రజా వాయిస్ రిపోర్టర్ కు ,ప్రజా వాయిస్ ఛానల్ కు పేపర్, అధికారులకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది..

సోనాలలో 'కొండింగ' విధ్వంసం

- 20 మందికి గాయాలు.. దొరకకుండా అధికారులకు ముప్పుతిప్పలు
- గ్రామంలో వీరవిహారం చేస్తున్న కొండింగ.. భయాందోళనలో స్థానికులు
- రంగంలోకి దిగినా పట్టుకోలేక పోతున్న అటవీ శాఖ రెస్క్యూ టీమ్
- ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, దాడుల నుంచి తప్పించుకోవాలని అధికారుల హెచ్చరిక.

ప్రజా వాయిస్, సోనాల / బోథ్ నియోజకవర్గం బోథ్ నియోజకవర్గ పరిధిలోని సోనాల మండల కేంద్రంలో ఒక కొండింగ (కొండముచ్చు) తీవ్ర భయాందోళన సృష్టిస్తోంది. గత కొన్ని రోజులుగా గ్రామంలో సంచరిస్తున్న ఈ కొండింగ ప్రజలపై విరుచుకుపడి ఇప్పటికే దాదాపు 20 మందిని తీవ్రంగా గాయపరిచింది. దీంతో సోనాల వాసులు బయటకు రావాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయం భయంగా గడుపుతున్నారు.విషయం తెలుసుకున్న అటవీ శాఖ రెస్క్యూ టీమ్ వెంటనే గ్రామానికి చేరుకుని దాన్ని బంధించేందుకు ముమ్మరంగా యత్నించింది. అయితే అధికారుల కంటికి చిక్కకుండా, వారి ప్రయత్నాలను తప్పించుకుంటూ ఆ కొండింగ గ్రామంలోనే తిరుగుతోంది. కొండింగ ఇంకా పట్టుబడకపోవడంతో గ్రామస్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అది అకస్మాత్తుగా ఎదురుపడి దాడికి దిగితే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తప్పించుకునేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. త్వరలోనే ప్రత్యేక ప్రణాళికతో ఆ కొండింగను పట్టుకుని దట్టమైన అటవీ ప్రాంతానికి తరలిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

ఆకలితో తిందామని టమాటా రైస్ పార్సల్ అందులో రాయి

- బాలాజీ దాబాలో ఆహార నాణ్యత లోపంపై బాధితుడి ఆవేదన
- ప్రశ్నిస్తే యజమాని నిర్లక్ష్య సమాధానం
- బాలాజీ దాబా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి

(ప్రజా వాయిస్ షాద్‌నగర్) రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ పరిధిలోని పరిగి రోడ్డులో గల బాలాజీ దాబా లో ఆహార నాణ్యత, పరిశుభ్రతా ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారాయి బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం ఆకలితో బాలాజీ దాబా నుంచి టమాటా రైస్ పార్సెల్ తీసుకెళ్లి ఇంట్లో తింటుండగా అన్నంలో రాయి వచ్చింది ఈ విషయంపై వెంటనే దాబా యజమానికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ యజమాని సరిగా స్పందించలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. టమాటా రైస్‌లో రాయి ఉన్న ఫోటోలు ఆధారాలు బయటకు రావడంతో హోటళ్లు, దాబాల్లో అందించే తిండి పదార్థాల నాణ్యతపై స్థానిక వినియోగదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ పరిశుభ్రత పాటించని ఇటువంటి దాబాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పోక్సో చట్టం, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

- నిడమనూరు న్యాయమూర్తి డి.టి. పృథ్వీరాజ్
- హాలియా ఎస్ఐ బండి సాయి ప్రశాంత్.

ప్రజా వాయిస్ /అనుముల:హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిడమనూరు గౌరవ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.టి. పృథ్వీరాజ్ విద్యార్థులకు పోక్సో చట్టం, డిజిటల్ అక్షరాస్యత మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, బాలలపై జరిగే లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం ద్వారా చట్టపరమైన రక్షణ కల్పించబడుతుందని, విద్యార్థులు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలు, ఆన్‌లైన్ వేధింపులు మరియు ఇతర సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని వివరించారు. ఏదైనా సమస్య ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.అనంతరం హాలియా ఎస్ఐ మాట్లాడుతూ, "పోలీస్ అక్క" కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఒక మహిళా కానిస్టేబుల్ పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు అందుబాటులో ఉంటారని, వారి సమస్యలను తెలుసుకొని అవసరమైన సహాయం అందిస్తారని తెలిపారు. విద్యార్థినులు ఎలాంటి వేధింపులు లేదా సమస్యలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కంది మల్ల నర్సింహారెడ్డి ఉపాధ్యాయులు, హాలియా ఎస్ఐ బి సాయి ప్రశాంత్ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

బెల్లంపల్లిలో ఇంటి దొంగతనం కేసు ఛేదన

- ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ్

ప్రజా వాయిస్ బెల్లంపల్లి.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఒక ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. కేసులో ప్రమేయం ఉన్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. శ్రీనివాసరావు వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బెల్లంపల్లి కాంట్రాక్టర్ బస్తికి చెందిన కొత్తపల్లి అర్జున్ తన కుటుంబంతో కలిసి ఈ నెల 23న బంధువుల ఇంటికి వెళ్తూ, ఇంటికి తాళం వేసి పక్కింటి వారికి సమాచారం అందించారు. ఈ క్రమంలో ఈ నెల 27న ఉదయం ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని పక్కింటి వ్యక్తి గమనించి అర్జున్‌కు సమాచారం ఇచ్చారు. బాధితుడు వచ్చి పరిశీలించగా, ఇంట్లోని బీరువాలో ఉన్న సుమారు రూ.6,500 విలువ గల 13 తులాల వెండి వస్తువులు (3 తులాల వెండి బ్రాస్లెట్, 8 తులాల కాళ్ల పట్టీలు తదితరాలు) మరియు రూ.3,000 నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు, గురువారం మధ్యాహ్నం పోచమ్మ చెరువు కొట్ట వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ ఉదంతం వెలుగులోకి వచ్చింది. వారి వద్ద నుంచి చోరీకి గురైన 13 తులాల వెండి వస్తువులను రికవరీ చేశారు.అరెస్టయిన నిందితులను బెల్లంపల్లి బస్తికి చెందిన యూనస్ షేక్ (A-1) మరియు ఎండి. గౌస్ బాబా (A-2)గా గుర్తించారు. నిందితుడు యూనస్ షేక్‌పై గతంలో ఎన్డీపీఎస్ చట్టం కింద బెల్లంపల్లి, తాళ్లగురిజాల స్టేషన్లలో, అలాగే నిజామాబాద్, సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్లలో చోరీ కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. మరో నిందితుడు గౌస్ బాబాపై కూడా తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయి ఉంది. ఈ కేసులో ఎ-3గా ఉన్న భగత్ సింగ్ నగర్‌కు చెందిన దాసరి కళ్యాణ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశామని వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలు ఊర్లకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే ఇరుగుపొరుగు వారికి జాగ్రత్తగా ఉండాలని చెప్పాలని సూచించారు. ప్రతి ఇంట్లో, కాలనీ వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇటువంటి దొంగతనాలను నివారించవచ్చని కోరారు. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన ఎస్ఐ రామకృష్ణను, సహకరించిన పోలీస్ సిబ్బందిని ఎస్ హెచ్ ఓ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- అగ్నిమాపక, నిఘా వ్యవస్థలు పటిష్టంగా ఉండాలిని
- బంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులు, ఔషధ దుకాణాలు, డయాగ్నస్టిక్ కేంద్రాలపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రజా వాయిస్ ప్రతినిధి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచడంతో పాటు అగ్నిమాపక, నిఘా వ్యవస్థలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు సహా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టి, వైద్య పరికరాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరై సమయపాలన పాటించాలని, ఆసుపత్రుల్లో ఎదురయ్యే సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.జిల్లాలోని ఆసుపత్రులు, ఔషధ దుకాణాలు, రోగ నిర్ధారణ కేంద్రాలు నిబంధనలకు అనుగుణంగా పనిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. తరచూ తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోగ నిర్ధారణ పరీక్షల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేసే కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. చిన్నారులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందించాలని, ప్రజలకు జన ఔషధి మందులపై అవగాహన కల్పించాలని తెలిపారు. టీబీ వ్యాధి నిర్మూలనకు సమన్వయంతో కృషి చేయాలని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మెరుగైన వైద్య సలహాలు, నిరంతర పర్యవేక్షణ ద్వారా వ్యాధి వ్యాప్తిని నియంత్రించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, డీసీహెచ్ఎస్ కాశీనాథ్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా పంచాయతీ భవనం!?

- అర్ధాంతరంగా నిలిచిన పనులు అస్తవ్యస్తగా మారిన పాలన!
- నిధులు మాయాజాలం అధికారుల స్పష్టత కరువు!
- మోక్షం ఎప్పుడో అంటూ ఎదురు చూస్తున్న ప్రజానీకం!
- అధికార పాలనలోనైనా పూర్తయితాయా అంటూ హేతువులు

ప్రజా వాయిస్ అశ్వారావుపేట తెలంగాణ రాష్ట్రంలో గత బి.ఆర్.ఎస్ పాలనలో ప్రతి మండలానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నామని అప్పటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతి మండల పరిధిలోని కొత్త పంచాయతీ కార్యాలయాన్ని క్షమించాలని (ఎన్ ఆర్ జి ఎస్) మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టాలని అంతేకాకుండా ఇటువంటి పనులు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని నిబంధనలను సడలింపు చేసి ఆదేశాలను జారీ చేసినప్పటికీ మండలాలలో కొన్ని పంచాయతీలు కార్యాలయాల పనులు అసంతృప్తి గాని మిగిలిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నేడు అటువంటి వాటికి కొత్త కళ అవలంబిస్తుందో లేదో తెలియదు కానీ వాటికి మంజూరైన నిధులు మాత్రం ఏమయ్యాయో అంటూ ప్రజానీకం సైతం హేతువులను వల్లించే పరిస్థితి కనిపిస్తుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలంలోని తొట్టి పంపు గ్రామంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్ ఆర్ జి ఎస్ మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన కొత్త పంచాయతీ కార్యాలయం నిర్మాణం అసంతృప్తి గాని నిలిచిపోయింది ఇటువంటి భవనం అర్ధాంతరంగా మధ్యలోనే వదిలేయడంతో నేడు సర్పంచి విధి నిర్వహణాలకు అనేక ఇబ్బందులు గురికావడం తప్పడం లేదని అంతేకాకుండా గత సర్పంచులు వదిలేసిన పాలన నేడు అలాగే ఉందని ఇన్నేళ్లు గడిచిన దీనిపై అధికారుల నోట కనీసం సమాధానం కూడా కరువు అవటంతో ప్రజలు మండిపడుతున్నట్లు విషసినియ సమాచారం అంతేకాకుండా ఏళ్ళు గడుస్తున్న భవన నిర్మాణం మాత్రం ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు ధోరణిగా గ్రామానికి గుండెకాయ లాంటి పంచాయతీ కార్యాలయం లేక అనేక సమావేశాలు ప్రజా సంక్షేమ సేవలు అస్తవ్యస్తగా మారాయని భారీగా ప్రచారం కొనసాగుతుంది ప్రజా సంక్షేమ సేవలు అంతంత మాత్రమే ఉంటున్నాయని సరియైన వసతి లేక సర్పంచి సిబ్బంది పడుతున్న పాటలు అన్నీ కావని కేవలం అంగనవాడి గదులలోని తాత్కాలిక వసతులతో కాలం వెళ్లి తీస్తే పరిస్థితి ఏర్పడిందని ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారే అంటూ విమర్శలో వ్యక్తం అవుతున్నాయి ప్రజల సొమ్ముతో కడుతున్న భవనాలు ఇలా అభ్యంతరంగా ఆగిపోతుంటే లక్షలాది రూపాయల ప్రజాధనం బూడిద పాలు పోసిన పన్నీర్ల తయారవుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పనులు ఎందుకు నిలిచిపోయాయి దీనికి బాధ్యత ఎవరు 21 లక్ష రూపాయల నిధులు ఏమయ్యాయి పంచాయతీ రాజ్ మరియు ఐటిడిఈ ఇంజనీర్ అధికారులు ఎందుకు స్పందించడం లేదు వీటి నిధులు కొరత ఎలా ఏర్పడింది అంటూ అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి అసలు కాంట్రాక్టర్లు భవనాన్ని నిర్లక్ష్యంగా వదిలేసి వెళ్లిపోవటానికి గల కారణం ఎవరిది ఈ వైఖరియం అంటూ అర్థం పడుతుందని తొట్టి పంపు ప్రజలు నిలదీస్తున్నారు అధికారులు బాధితరహితానికి ఈ అసంపూర్తి భవనమే సజీవ సాక్ష్యం అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తొట్టిపంపు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ వివరణ :

పంచాయతీ పనుల ఆలస్యానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని పంచాయతీ కార్యదర్శి స్పష్టం చేశారు. పనులను వెంటనే ప్రారంభించాలని పలుమార్లు ఆదేశించినప్పటికీ, కాంట్రాక్టర్ కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, క్షేత్రస్థాయిలో త్వరగా పనులు ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

తొట్టిపంపు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ వివరణ :

పంచాయతీ పనుల ఆలస్యానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని పంచాయతీ కార్యదర్శి స్పష్టం చేశారు. పనులను వెంటనే ప్రారంభించాలని పలుమార్లు ఆదేశించినప్పటికీ, కాంట్రాక్టర్ కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, క్షేత్రస్థాయిలో త్వరగా పనులు ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఆరు నెలలుగా ముగ్గురు అధ్యాపకులు లేరు ఉత్తీర్ణత సాధించేది ఎలా

- ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్
- షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఆవేదన
- మూడు కీలక సబ్జెక్టులకు ఉపాధ్యాయుల కొరిత
- నవంబర్11 నుంచి పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థులు డిమాండ్

(ప్రజా వాయిస్ షాద్‌నగర్) రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫార్మాస్యూటికల్స్ మాన్యుఫాక్చరింగ్ అండ్ క్వాలిటీ కోర్సు చదువుతున్న 15 మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. కోర్సు ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్నా ఈ కీలక విభాగంలో జి.ఎం.పి, ఈ హెచ్ ఎస్, మరియు పి పి వంటి 3 ప్రధాన సబ్జెక్టులకు అధ్యాపకులను నియమించకపోవడంపై విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ. 12,700 ఫీజు చెల్లించినప్పటికీ కేవలం ఇంగ్లిష్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు మాత్రమే బోధన కొనసాగుతోందని మిగిలిన సబ్జెక్టుల సిలబస్ ఏమాత్రం పూర్తి కాలేదని విద్యార్థులు వాపోతున్నారు. నవంబర్ 11వ తేదీ నుంచి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బోధన లేకుండా పరీక్షలు ఎలా రాయాలని వారు ప్రశ్నిస్తున్నారు ఈ సమస్యపై ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ విద్యార్థులతో కలిసి ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ కళాశాలల్లో చేరిన పేద విద్యార్థుల జీవితాలతో అధికారులు చెలగాటమాడటం సమంజసం కాదన్నారు. తక్షణమే గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని, విద్యార్థులకు సిలబస్‌పై అవగాహన వచ్చేవరకు నవంబర్ 11న జరగాల్సిన సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు స్థానికంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న ఈ అధ్యాపకుల కొరత సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ నేతలు మరియు తల్లి దండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

జర్నలిస్టుల ఇంటి స్థలాల ఫైలును వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ లేఖ ఇచ్చినా కేటాయింపులు ఆలస్యం కావడం తగదు
- న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బానోతు హనుమంత్ నాయక్

ప్రజా వాయిస్ హుస్నాబాద్ హుస్నాబాద్ పట్టణంలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని జర్నలిస్టు సంఘాల నాయకులు కోరారు. గతంలో అధికారులు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. నివాస స్థలాల కోసం పలుమార్లు వినతులు సమర్పించినా స్పష్టమైన నిర్ణయం వెలువడకపోవడం విచారకరమని పేర్కొన్నారు.పట్టణంలో భూమిలేని పేద జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కల్పించేందుకు మే 27న సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి లేఖ జారీ అయిందని నాయకులు తెలిపారు. ఎకరం 20 గుంటల భూమికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నప్పటికీ, కేటాయింపు ప్రక్రియలో ఆలస్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.హుస్నాబాద్ న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బానోతు హనుమంత్ నాయక్ మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇంటి స్థలాల ఫైలు ఏ దశలో ఉందో అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు పారదర్శకంగా స్థలాలు కేటాయించాలని, ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరారు. సొంతింటి కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు అక్రమ్ మొహమ్మద్, కొయ్యడ అనిల్ కుమార్,కాశబోయిన రవి, ఠాకూర్ నర్సింగ్, కుద్రత్ అలీ, గుల్ల రవికుమార్, వంగ రాజు, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లాస్య మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

- కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ .
- కలెక్టర్ హేమావతి న్యాయం చేస్తామని హామీ

ప్రజా వాయిస్ దుబ్బాక / తొగుటతొగుట మండలం గుడికందుల గ్రామానికి చెందిన దళిత విద్యార్థిని దావులగళ్ల లాస్య మృతిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక పరిహారం అందించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. లాస్య మృతిని ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొంటూ, ఈ ఘటన ప్రభుత్వ హత్యతో సమానమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో లాస్య మృతదేహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ఆమె తల్లిదండ్రులు దావులగళ్ల యాదమ్మ, సంతోష్‌లను పరామర్శించారు. అనంతరం సుమారు మూడు గంటల పాటు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మార్చురీ ఎదుట ఆందోళనలో పాల్గొని, ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.గుడికందుల గ్రామానికి చెందిన లాస్య సిద్దిపేట మండలం రాఘవాపూర్‌లోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. రాత్రి పది గంటల వరకు ఆరోగ్యంగా ఉన్న విద్యార్థిని తెల్లవారుజామున ఐదు గంటలకల్లా మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మృతికి గల కారణాలను నిష్పక్షపాతంగా విచారించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

సంక్షేమ హాస్టళ్లలో కనీస వసతులు కల్పించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. నిరుపేద విద్యార్థులకు చదువే ప్రధాన ఆస్తి అని, అలాంటి విద్యార్థులు చదువుకునే సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమన్నారు.తాను తరచూ సంక్షేమ హాస్టళ్లను సందర్శిస్తుంటానని, అనేక చోట్ల తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, లైటింగ్ సదుపాయాల సమస్యలు కనిపిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని, తల్లిదండ్రుల మాదిరిగా బాధ్యత తీసుకోవాల్సిన కొందరు హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

కలెక్టర్ హేమావతిని కలిసి వినతి పత్రం అందజేశారు

లాస్య మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సిద్దిపేట జిల్లా కలెక్టర్ హేమావతిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం అందించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై కలెక్టర్ హేమావతి స్పందిస్తూ, ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఇన్‌చార్జి మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. సమగ్ర విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నిర్లక్ష్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

లాస్య మృతి ఘటనపై జిల్లా యంత్రాంగం, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని ఎమ్మెల్యే కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని సహించరాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని హాస్టళ్లలో అవసరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

మల్లన్నసాగర్ కట్టను ధ్వంసం చేయడానికే బ్లాస్టింగా?

- మల్లన్నసాగర్ సమీపంలో అనుమతులు లేకుండా పేలుళ్లు
- 400 మీటర్ల నిబంధనకు తూట్లు
- కట్టకు బీటలు.. ఇళ్లకు నష్టం
- అర్ధరాత్రి వేళల్లోనూ బ్లాస్టింగ్
- కట్ట లీకేజీపై స్థానికుల్లో ఆందోళన
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :మల్లన్నసాగర్ ప్రాజెక్టు సమీపంలో అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్నారని, పేలుళ్లతో ప్రాజెక్టు కట్టకు బీటలు వారడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇళ్లు దెబ్బతింటున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. గురువారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి మల్లన్నసాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు కొనసాగిస్తోందని, గత రెండు మూడు నెలలుగా ప్రాజెక్టు సమీపంలో పేలుళ్లు జరుపుతున్నారని స్థానికులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టు భద్రతకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

నిబంధనలు ఉన్నా పట్టించుకోరా?

మల్లన్నసాగర్ కట్టకు 400 మీటర్ల దూరంలోనే అవసరమైన అనుమతులు తీసుకుని బ్లాస్టింగ్ చేయాలనే నిబంధనలు ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. అయితే కట్టకు కేవలం 100 మీటర్ల లోపలే ఎలాంటి అనుమతులు లేకుండా పేలుళ్లు జరుపుతున్నారని ఆరోపించారు. నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవడం, భద్రతా ప్రమాణాలు పాటించడం తప్పనిసరి అయినప్పటికీ వాటిని ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టుకు ఇంత సమీపంలో బ్లాస్టింగ్ చేయడానికి ఎవరు అనుమతిచ్చారు? అనుమతులు లేకుండా పనులు జరుగుతుంటే సంబంధిత శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పేలుళ్లతో ప్రాజెక్టు భద్రతకు ముప్పు?

గత రెండు మూడు నెలలుగా జరుగుతున్న బ్లాస్టింగ్ కారణంగా మల్లన్నసాగర్ కట్టకు బీటలు వారాయని, ఇళ్లకు కూడా నష్టం వాటిల్లుతోందని స్థానికులు చెబుతున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేలుళ్ల అనంతరం కట్ట నుంచి నీటి లీకేజీ జరుగుతోందన్న సమాచారం మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ ఆరోపణలను అధికారులు తక్షణమే పరిశీలించి, కట్ట పరిస్థితిని నిపుణులతో తనిఖీ చేయించాలని కోరారు. నీటి లీకేజీకి కారణాలేమిటో గుర్తించి, ప్రాజెక్టు భద్రతకు ఎలాంటి ముప్పు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల ఇళ్లకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

అర్ధరాత్రి వేళల్లోనూ బ్లాస్టింగ్

బ్లాస్టింగ్‌కు తాను అనుమతులు ఇవ్వకపోతే అర్ధరాత్రి వేళల్లో దొంగతనంగా పేలుళ్లు జరుపుతున్నారని తిప్పారం గ్రామ సర్పంచ్ చెబుతున్నారని హరీశ్‌రావు వెల్లడించారు. పగటిపూట కాకుండా రాత్రి వేళల్లో బ్లాస్టింగ్ నిర్వహించాల్సిన అవసరమేమిటని ప్రశ్నించారు. అనుమతులు, భద్రతా నిబంధనలకు సంబంధించి పారదర్శకత పాటించకుండా పనులు కొనసాగించడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ పేలుళ్లకు ఎవరు బాధ్యులు, ఏ సంస్థ పనులు నిర్వహిస్తోంది, వాటికి అనుమతులు ఉన్నాయా అనే వివరాలను అధికారులు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

ఫిర్యాదు చేసినా స్పందన ఏదీ?

బ్లాస్టింగ్ వ్యవహారంపై అధికారులకు, పోలీసులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా తమకు గుర్తులేదని, తమ వద్ద సమాచారం లేదని చెబుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రాజెక్టు కట్టకు సమీపంలో పేలుళ్లు జరుగుతున్నాయన్న ఫిర్యాదులపై సంబంధిత శాఖలు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. కట్టకు బీటలు, నీటి లీకేజీ, ఇళ్లకు నష్టం వంటి అంశాలు వెలుగులోకి వస్తున్నప్పుడు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని అన్నారు. ఫిర్యాదులపై విచారణ జరిపి, బ్లాస్టింగ్ అనుమతులు, భద్రతా ప్రమాణాల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

కట్టను ధ్వంసం చేయడానికేనా?

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు కొనసాగిస్తోందని ఆరోపించిన హరీశ్‌రావు.. మల్లన్నసాగర్ కట్టకు సమీపంలో జరుగుతున్న బ్లాస్టింగ్ వెనుక ఉద్దేశమేమిటని ప్రశ్నించారు. ఇదంతా మల్లన్నసాగర్ కట్టను ధ్వంసం చేయడానికే చేస్తున్నారా అని నిలదీశారు. ప్రాజెక్టు భద్రత, నిర్వాసితుల నివాసాల రక్షణకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకోకూడదన్నారు. బ్లాస్టింగ్‌పై సమగ్ర విచారణ జరిపి, అనుమతులు లేకుండా పనులు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ కట్ట భద్రతపై నెలకొన్న ఆందోళనలను నివృత్తి చేసి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.

ఆరు లక్షలు చెల్లించినా ఆగని వేధింపులు

- లెక్కలు తేల్చకుండా మరోసారి డబ్బుల కోసం ఒత్తిడి
- ఇంటిని తాకట్టు పెట్టి అప్పు తీర్చా.. ఇంకా ఎక్కడి నుంచి తేవాలి
- న్యాయం చేయకుంటే చావే శరణ్యమంటూ వీఓఏ దేవకర్ణ ఆవేదన

ప్రజా వాయిస్,అనంతగిరి: ఇంటిని తాకట్టు పెట్టి, అప్పులు చేసి ఆరు లక్షల రూపాయలు చెల్లించినా వేధింపులు ఆగడం లేదని వెంకట రామాపురం గ్రామానికి చెందిన మాజీ వీఓఏ దేవకర్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సంఘాల సభ్యులు ఇంకా డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. మహిళా సంఘాల నిధుల వినియోగంపై గతంలో తనపై ఆరోపణలు వచ్చాయని, ఈ క్రమంలో ఇప్పటికే ఆరు లక్షల రూపాయలు తిరిగి చెల్లించానని తెలిపారు. అయినా చెల్లించిన డబ్బులకు లెక్కలు చూపకుండా మరో రూ.30 వేలు, రూ.40 వేలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు.తాను చెల్లించిన మొత్తాన్ని ఏ సంఘానికి ఎంత ఇచ్చారో వివరాలు చూపించాలని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని లెక్కలు తేల్చి న్యాయం చేయాలని దేవకర్ణ విజ్ఞప్తి చేశారు. వేధింపులు కొనసాగితే చావే శరణ్యమంటూ కన్నీటిపర్యంతమయ్యారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు

- ఐదు నెలల నోటీసుల తర్వాత అక్రమ నిర్మాణాల తొలగింపు

ప్రజావాయిస్ / మోమిన్‌పేట్:ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని మోమిన్‌పేట్ తహశీల్దార్ మునిరొద్దీన్ స్పష్టం చేశారు. గురువారం మండలంలోని దుర్గం చెరువు గ్రామంలో ఐదు నెలలుగా నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో పోలీసుల బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను తొలగించారు.మోమిన్‌పేట్ ఎస్సై భరత్ భూషణ్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురికి సంబంధించినట్లు గుర్తించిన ఆక్రమణలను తొలగించారు. గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్, పోలీసు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నిరంతరం చర్యలు చేపడతామని అధికారులు సంకేతాలిచ్చారు.

ఎమ్మెల్యే చెప్పినా పనులు ఆగవా

- నిజంగానే ఆపమన్నారా లేక కన్నుకొట్టి ఆపమన్నారా
- ఎలికట్టలో డాటా సెంటర్ కేబుల్ పనులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తినబీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

(ప్రజా వాయిస్ షాద్‌నగర్) స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా మీడియా సాక్షిగా ఆదేశించినప్పటికీ ఎలికట్ట వద్ద డాటా సెంటర్ కేబుల్ పనులు ఎందుకు ఆగడం లేదని షాద్‌నగర్ బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట వద్ద గురువారం కొనసాగుతున్న భూగర్భ విద్యుత్ కేబుల్ తవ్వకాల పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్ అండ్ బీ ఏఈ, డీఈ, ఈఈ అధికారులతో మాట్లాడి పనులు వెంటనే నిలిపివేయాలని ఆదేశించినట్లు ప్రకటించినప్పటికీ, గురువారం నాటికి క్షేత్రస్థాయిలో పనులు యథావిధిగా కొనసాగడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు ఎమ్మెల్యే మాటలకు అధికారుల వద్ద విలువ లేదా లేక ఆపమని పైకి చెప్పి, వెనుక నుంచి కన్నుకొట్టి చేసుకోమన్నారా అని ఎద్దేవా చేశారు షాద్‌నగర్–పరిగి రహదారి విస్తరణ చేపడుతున్న సమయంలో రోడ్డును తవ్వేందుకు అనుమతులు ఎవరు ఇచ్చారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూగర్భంలో భారీగా 220 కేవీ విద్యుత్ కేబుళ్లు ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు, వాహనదారులకు తీవ్ర భద్రతాపరమైన ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు డాటా సెంటర్ కేబుల్ తవ్వకాలకు సంబంధించిన అనుమతి పత్రాలు భద్రతా ప్రమాణాలను అధికారులు వెంటనే వెల్లడించాలి పర్యావరణం ప్రజల భద్రతపై ప్రభావం చూపే ఈ పనులపై తక్షణమే విచారణ జరిపించాలి కేబుల్ పనులను వెంటనే నిలిపివేసి భద్రతా చర్యలు తీసుకోకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

జానారెడ్డిని టచ్ చేస్తే ఖబడ్దార్ బిడ్డా

- ఆధారాలుంటే ప్రజల ముందు పెట్టి మాట్లాడాలి
- నోటికొచ్చినట్లు విమర్శిస్తే సహించేది లేదు
- తీన్మార్ మల్లన్నకు కొట్టే రమేష్ యాదవ్ మాస్ వార్నింగ్.

ప్రజా వాయిస్,పెద్దవూర: మాజీ సీఎల్పీ నేత, సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డిపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టే రమేష్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జానారెడ్డిపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరి కాదని, రాజకీయ విమర్శల పేరుతో ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజాసేవకు జానారెడ్డి చేసిన కృషిని గుర్తించాలని రమేష్ యాదవ్ అన్నారు. బీసీలకు అన్యాయం చేశారంటూ ఆరోపణలు చేయడం కాదని, అందుకు సంబంధించిన ఆధారాలు ఉంటే ప్రజల ముందు బయటపెట్టి మాట్లాడాలని సవాల్ విసిరారు.జానారెడ్డిపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఖబడ్దార్ బిడ్డా.. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదు అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై కొట్టే రమేష్ యాదవ్ ఘాటుగా స్పందించారు. సీనియర్ నాయకులపై విమర్శలు చేసే ముందు వారి రాజకీయ ప్రస్థానం, ప్రజలకు చేసిన సేవలను తెలుసుకోవాలని సూచించారు.రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, అయితే అవి వాస్తవాలు, ఆధారాల ప్రాతిపదికన ఉండాలని రమేష్ యాదవ్ స్పష్టం చేశారు. వ్యక్తిగత విమర్శలకు దిగకుండా, ప్రతి మాటకు బాధ్యత వహించాలని హితవు పలికారు. సీనియర్ నాయకుల గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

రూ. 22 వేల లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన జీపీఓ డి. శ్రీనివాస్

- భూమి వారసత్వ సవరణ నివేదిక కోసం లంచం డిమాండ్
- తన కార్యాలయంలోనే రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఆదిలాబాద్ ఎసిబి అధికారులు.
- నిందితుడి అరెస్ట్.. కరీంనగర్ ఎసిబి కోర్టుకు తరలింపు

ప్రజా వాయిస్, మంచిర్యాల /ఆదిలాబాద్ వ్యవసాయ భూమి రికార్డుల్లో తండ్రి పేరు సవరించి వారసత్వ హక్కులు కల్పించేందుకు లంచం డిమాండ్ చేసిన గ్రామా పాలనాధికారి (GPO) ఎసిబి అధికారులకు చిక్కిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ రేంజ్ ఎసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా పరిధిలోని మోసం గ్రామానికి చెందిన జీపీఓ డి. శ్రీనివాస్, బాధితుడి తండ్రి పేరును రెవెన్యూ రికార్డుల్లో సరిచేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపేందుకు గానూ రూ. 22,000 లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించడంతో, వారి సూచనల మేరకు గురువారం తన కార్యాలయంలోనే శ్రీనివాస్ రూ. 22,000 లంచం తీసుకుంటుండగా పక్కా ప్రణాళికతో దాడులు చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సదరు సొమ్మును స్వాధీనం చేసుకుని, అధికారాన్ని దుర్వినియోగం చేసిన అధికారిని అరెస్ట్ చేశారు. నిందితుడిని కరీంనగర్ ఎసిబి ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ 9440446106 ద్వారా ఫిర్యాదు చేయాలని ఎసిబి అధికారులు కోరారు.

తమకు న్యాయం చేయాలని ఎస్టీ రైతుల వినతి

- సర్వే నెంబర్ 97 హోతి (కే) భూమిపై వివాదం
- 54 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని కాపాడాలి
- రెవెన్యూ అధికారులకు పత్తునాయక్ తాండ రైతుల ఫిర్యాదు

ప్రజా వాయిస్ జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని హోతి (కె) గ్రామ సర్వే నంబర్ 97లో తాము సుమారు 54 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పత్తునాయక్ తాండకు చెందిన ఎస్టీ (లంబాడ) రైతులు అధికారులను కోరారు. ఈ మేరకు జహీరాబాద్ రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరిగింది.అనంతరం దాని ప్రతులను రెవెన్యూ డివిజినల్ అధికారి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు పంపించినట్లు తెలిపారు.

వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం..

జీవనోపాధి కోసం గతంలో హోతి (కె) గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 97లో తమకు భూమిని కేటాయించారని, అప్పటి నుంచి ఆ భూమిలో పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని రైతులు తెలిపారు. గతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా ఇటీవల సర్వే నెంబర్ 97లోని సుమారు ఐదు ఎకరాల భూమి తమదంటూ కొందరు ప్రొసీడింగ్స్ చూపిస్తున్నారని, ఆ స్థలంలో ఈద్గా, శ్మశానవాటిక ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపించారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా సాగు భూముల హద్దుల్లో సర్వే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై గతంలో రెవెన్యూ అధికారులు ఇరువర్గాలను పిలిచి విచారించినప్పుడు, రైతుల సాగు భూములకు ఇబ్బంది కలగకుండా అవసరమైన మేరకు మాత్రమే భూమిని తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రైతులు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న సర్వే ఆ హామీకి విరుద్ధంగా ఉందని ఆరోపించారు.తమ తాండలో ఎస్టీ లంబాడలకు ప్రత్యేక శ్మశానవాటిక, క్రీడా ప్రాంగణం వంటి సదుపాయాలు లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ సాగు భూములకు నష్టం కలగకుండా, భూమి హక్కులు మరియు హద్దులను అధికారికంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు..

పోక్సో చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి టి. రవీందర్
- భైంసా సరస్వతీ శిశు మందిరంలో 'సురక్షిత బచపన్ అభియాన్' లీగల్ అవేర్ నెస్ క్యాంప్
- హాజరైన సీనియర్ సివిల్ జడ్జి, టౌన్ సీఐ, ఎస్సై

నిర్మల్ జిల్లా ప్రజా వాయిస్ ప్రతినిధి విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని,అప్పుడే ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయగలరని భైంసా సీనియర్ సివిల్ జడ్జి టి. రవీందర్ పేర్కొన్నారు. భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీలో గల శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో 'సురక్షిత బచపన్ అభియాన్' లో భాగంగా 'జిల్లా లీగల్ అవేర్‌నెస్ క్యాంప్ ఆన్ పోక్సో యాక్ట్ 2012' (POCSO Act) కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి టి. రవీందర్, భైంసా టౌన్ సీఐ అంజత్ షేక్, మరియు టౌన్ ఎస్సై దయాళ్ సింగ్ విచ్చేశారు.ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, బాలల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన పోక్సో చట్టం (POCSO Act 2012) యొక్క ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు తమకు జరిగే అన్యాయాలపై ఎలా స్పందించాలో, ఎలాంటి రక్షణలు చట్టంలో ఉన్నాయో చాలా చక్కగా టీవీ మార్గదర్శనం చేశారు.భైంసా టౌన్ సీఐ అంజత్ షేక్టాన్ ఎస్సై దయాళ్ సింగ్ మాట్లాడుతూ, విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, ఎలాంటి భయాలు లేకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. సమాజంలో బాలలపై జరిగే అకృత్యాలను అరికట్టడంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాత్ర కూడా కీలకమైనదని వారు గుర్తుచేశారు. కార్యక్రమం విద్యార్థులకు, ఆచార్యులకు మరియు పాఠశాల సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడిందని, చట్టాలపై ఎంతో స్పష్టత లభించిందని పాఠశాల ప్రధానాచార్యులు నామాల భోజన్న తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, మిగిలిన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

నీటి లభ్యతను బట్టి యాసంగి పంటల ప్రణాళిక..
భూగర్భ జలాల సంరక్షణే లక్ష్యం
ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం..
రైతులు అప్రమత్తంగా ఉండాలి
పెసర, మినుము, శనగ, వేరుశనగ
సాగుతో నీటి పొదుపు
ఖేత్ బచావో అభియాన్‌లో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు

ప్రజా వాయిస్,అనంతగిరి:
ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అందె సతీష్ సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటి వనరులు పరిమితంగా ఉన్న రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో రైతులకు నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే పరిస్థితులు ఏర్పడితే భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నీటి వనరులను సంరక్షించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునేందుకు పెసర, మినుము, బొబ్బెర, శనగ, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.గడ్డిపల్లి వ్యవసాయ శాస్త్రవేత్త ఆదర్శ్ మాట్లాడుతూ వరి పంటకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని, నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేస్తే పంట మధ్యలో నీటి కొరత ఏర్పడి దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. రైతులు తమ భూముల స్వభావం, నేలలోని తేమ, నీటి లభ్యతను బట్టి అనువైన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి విధానాన్ని పాటించడం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించడం, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించడం ద్వారా నేల సారవంతతను కాపాడుకోవచ్చని వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని తెలిపారు.గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ భూగర్భ జలాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో మార్పులు చేసుకోవాలని రైతులకు సూచించారు. గ్రామంలో నీటి వనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈవో అన్వేష్, హెచ్ఈవో ఇస్మాయిల్, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, రైతులు కొల్లు సుబ్బారావు, గద్దె రామారావు, దేవులపల్లి నరసింహారావు, రేపూరి శ్రీనివాసరావు, గుండ్లపల్లి వెంకన్న, గూడపురి కోటయ్య, కొరివి వెంకటేశ్వర్లు, బుర్రా వీరబాబు, దాములూరి సత్యనారాయణ, వీరబోయిన సైదులు, బుర్రా నాగమల్లేశ్వరరావు, నేరెళ్ల చంద్రయ్య, మల్లెబోయిన మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు అభివృద్ధి పనుల సాధనకు నవంబర్ 2న కోరుకంటి చందర్ నిరాహార దీక్ష

- పెద్దంపేట ఓవర్ బ్రిడ్జి, ఖుర్జీ భూములకు పట్టాలు ఇవ్వాలి
- అంతర్గాం-మంచిర్యాల గోదావరి వంతెన
- ఇండస్ట్రియల్ పార్కు పనులు ప్రారంభించాలి

ప్రజా వాయిస్ గోదావరిఖని
పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ఖుర్జీ కమ్మి భూములకు పట్టాల జారీ, అంతర్గాం--మంచిర్యాల గోదావరి వంతెన నిర్మాణం, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు వంటి నాలుగు కీలక అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 2న అంతర్గాం మండల కేంద్రంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నాలుగు కీలక అంశాలపై తక్షణమే స్పందించి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు. పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగుతాయని, ఖుర్జీ కమ్మి భూములకు పట్టాలు అందించడం ద్వారా భూ సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. అంతర్గాం--మంచిర్యాల ప్రాంతాలను కలిపేలా గోదావరి నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కోరుకంటి చందర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న ఈ నిరాహార దీక్షకు ప్రజలు, పార్టీ శ్రేణులు మద్దతు తెలపాలని ఆయన కోరారు.

అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఏసీపీ సదానందం

ప్రజా వాయిస్ అక్కన్నపేట
అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో భాగంగా హుస్నాబాద్ ఏసీపీ సదానందం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులు, స్టేషన్ జనరల్ డైరీ, క్రైమ్ రికార్డులు, కేసులకు సంబంధించిన దర్యాప్తు పత్రాలు, పెండింగ్ కేసుల వివరాలు మరియు సిబ్బంది విధుల నిర్వహణ తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని, కేసులకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నవీకరించాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టం చేశారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు రాత్రి గస్తీని సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. అన్ని రికార్డులను నిబంధనల ప్రకారం నిర్వహిస్తూ విధుల పట్ల పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో సీఐ శ్రీధర్ మరియు అక్కన్నపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రశాంత్ కూడా పాల్గొన్నారు. ఏసీపీ చేసిన సూచనలన్నింటినీ తప్పనిసరిగా అమలు చేస్తూ పోలీస్ స్టేషన్ పనితీరును మరింత మెరుగుపరుస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

బోథ్ మోడల్ స్కూల్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే: విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి: ఎమ్మెల్యే
గ్రౌండ్ గ్రావెల్, విద్యుత్ దీపాల సమస్యల పరిష్కారానికి తక్షణ హామీ
త్వరలోనే మోడల్ స్కూల్‌ను ప్రైమరీ మోడల్ స్కూల్‌గా మారుస్తామని వెల్లడి

ప్రజా వాయిస్, బోథ్/ బోథ్ నియోజకవర్గం
బోథ్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో గురువారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థినులు ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, ఇతర అన్ని రంగాల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. 9వ తరగతి విద్యార్థినులు పాఠశాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. ఆటల పోటీల కోసం మైదానంలో గ్రావెల్ వేయిస్తామని, విద్యుత్ దీపాల సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని స్పష్టమైన భరోసానిచ్చారు. విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని ధైర్యాన్ని నింపారు. మోడల్ స్కూల్‌ను ప్రైమరీ మోడల్ స్కూల్‌గా మార్చేందుకు రెండు రోజుల క్రితమే విద్యాశాఖ కార్యదర్శిని కలిశానని, త్వరలోనే పాఠశాల స్థాయి పెంచి మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు.?ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు రాజు రెడ్డి, రూప్చంద్, సంజయ్, బాబులాల్, ఎలుక రాజు, పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు రాకేష్ రెడ్డి, సంజీవ్, రమణ గౌడ్, గంగమల్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని విద్యారంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తాం

- కొండేల మారుతి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపన కోసం 1980లో ఆమరణ నిరాహార దీక్ష.. 46 ఏళ్ల స్మృతిపథం కార్యక్రమం

ప్రజా వాయిస్ మంథని
మంథని ప్రాంత విద్యారంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. గురువారం మంథనిలో నిర్వహించిన స్మృతిపథం 46 వసంతాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంథనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపన కోసం 1980లో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు 46 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వక్తలు చర్చించారు. విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం నాక్ బృందం సందర్శించిన సమయంలో పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షుడు కొండేల మారుతి అందించిన సేవలను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పర్సయ్య అభినందించారు. మంథని విద్యార్థులు, యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ ఆడేపు లక్ష్మీనారాయణ, సీనియర్ సిటిజన్ ప్రతినిధి, సామాజికవేత్త పొరెడ్డి వెంకటరెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రామడుగు మారుతీరావు, బీజేపీ నాయకుడు భోగోజు శ్రీనివాస్, సామాజిక విశ్లేషకుడు మధు తదితరులు పాల్గొన్నారు.

2027 గోదావరి పుష్కరాలకు మంథనిలో భారీ ఏర్పాట్లు

- పుష్కర ఘాట్ అభివృద్ధికి రూ.23 కోట్లు..
- గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి రూ.10 కోట్లు

ప్రజా వాయిస్ మంథని
2027లో జరిగే గోదావరి పుష్కరాలకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ అధికారులను ఆదేశించారు. గురువారం మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆమె పరిశీలించారు. మంథని పుష్కర ఘాట్ పునర్నిర్మాణం, విస్తరణ పనులకు ప్రభుత్వం రూ.23 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. గౌతమేశ్వర స్వామి ఆలయాన్ని ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం రూ.10 కోట్లతో పునర్నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కాశీ తరహాలో ప్రతిరోజూ సాయంత్రం గోదావరి నదికి సప్త హారతులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఓదెల, రామగుండంలోనూ ఘాట్లు
పుష్కరాల సందర్భంగా మంథనితో పాటు ఓదెల, రామగుండం ప్రాంతాల్లోనూ చిన్న పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయనున్నట్లు శైలజ రామయ్యార్ తెలిపారు. పుష్కరాల ఏర్పాట్ల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్‌కమిటీకి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పుష్కర ఘాట్ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి పనులు పూర్తి చేసేలా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ శ్రీరాములు, రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

ప్రజా వాయిస్, శంకరపట్నం(అక్టోబర్ 29):
రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. గురువారం తాడికల్, కొత్తగట్టు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని, తూకంలో మోసాలు, తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. సన్న వడ్లకు ప్రభుత్వం అందిస్తున్న క్వింటాలుకు రూ.500 బోనస్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు కీసర సంపత్, గాజుల మహేష్ కుమార్, గోపగోని బస్వయ్య గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి, నాయకులు గట్టు తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కోరెం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో రక్తదానం

శంషాబాద్ ట్రాఫిక్ పోలీసుల సేవాభావం..35 మంది రక్తదానం

ప్రజావాయిస్//శంషాబాద్:
అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో శంషాబాద్‌కు చెందిన సుమారు 35 మంది ట్రాఫిక్ పోలీసులు, ట్రాఫిక్ మార్షల్స్,యువత రక్తదానం చేశారు.ట్రాఫిక్ డీసీపీ-3 పరిధిలోని పెట్లబురుజు సిటీ ట్రైనింగ్ కాలేజీలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవిస్ ఐపీఎస్,డీసీపీ రాహుల్ హెగ్డే ఐపీఎస్,అడిషనల్ డీసీపీ రాములు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.శంషాబాద్ ఏసీపీ పి.నాగభూషణం,సీఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసుల బృందం శిబిరంలో పాల్గొంది. రక్తదానం చేసిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

కాలనీవాసులకు ఆహ్లాదం.. పిల్లలకు ఆటవిడుపు

న్యూ హుడా కాలనీ పార్క్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ప్రజావాయిస్//శంషాబాద్:
రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. శంషాబాద్ 119వ డివిజన్ పరిధిలోని న్యూ హుడా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం,పిల్లలకు ఆటవిడుపు,పెద్దలకు సేదతీరే అవకాశం కల్పించేలా పార్కు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పిల్లలు ఆడుకునేందుకు, పెద్దలు సేదతీరేందుకు పార్కులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ,కాలనీల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,మెరుగు సురేష్ ముదిరాజ్,గణేష్ గుప్తా, 119వ డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, 118వ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మన్ కోలన్ సుష్మ, మహేందర్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, జి.వై.ప్రభాకర్‌తో పాటు జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కరత్వాడ గ్రామాభివృద్ధే ధ్యేయం సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు

వేసవి నీటి ఎద్దడి నివారణ, పైప్‌లైన్ల మరమ్మతులపై సర్వసభ్య సమావేశంలో చర్చ

గ్రామ వీధుల్లో వెలగని పాత దీపాల స్థానంలో కొత్త ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు

పరిశుభ్రత, డ్రైనేజీ పూడికతీత, ఉపాధి హామీ పనుల వేగవంతానికి ఏకగ్రీవ తీర్మానం

ప్రజా వాయిస్, బోథ్ / బోథ్ నియోజకవర్గం
బోథ్ మండల పరిధిలోని కరత్వాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు అధ్యక్షతన పంచాయతీ సర్వసభ్య సమావేశం (జనరల్ బాడీ) మంగళవారం నిర్వహించారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై ప్రజాప్రతినిధులు కూలంకషంగా చర్చించి ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఎలాంటి తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పైప్‌లైన్ల మరమ్మతులు, బోరుబావుల పునరుద్ధరణతో పాటు అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ దోమల నివారణ చర్యలు, డ్రైనేజీల పూడికతీత పనులు మరియు ప్రతిరోజు నిలకడగా చెత్త సేకరణ చేపట్టాలని నిర్ణయించారు. వీధుల్లో వెలగని పాత బల్బుల స్థానంలో నూతన ఎల్ఈడీ దీపాలను అమర్చడంతో పాటు, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సమ్రీన్ సుల్తానా, ఉపసర్పంచ్ ద్యాగల గంగరాణి, వార్డు సభ్యులు దేశం భీమలింగు, వెల్మల నారాయణ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల సమన్వయంతోనే మండల ప్రగతి

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో సర్వసభ్య సమీక్షా సమావేశం

శ్రీరంగాపూర్ అక్టోబర్ 29 ప్రజా వాయిస్
మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సమీక్షా సమావేశం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించబడింది. మండలంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.సమావేశంలో భాగంగా అధికారులు తమ పరిధిలోని ప్రగతి నివేదికలను సమర్పించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించాలని, వివిధ శాఖల సమన్వయంతో మండల ప్రగతికి తోడ్పడాలని ఈ సందర్భంగా చర్చించారు.ఈ ఉన్నత స్థాయి సమీక్షా కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుధారాణి, ఎంపీడీవో చెన్నయ్య, తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీవో రాజ్ కుమార్, పెబ్బేర్ సింగిల్ విండో చైర్మన్ రామ్ రెడ్డి, ఎస్సై హిమబిందు, వ్యవసాయ అధికారి హైమావతి, వైద్య అధికారి రాముడు, విద్యాధికారి హనుమంతు, ఏపీఎం చంద్రకళ, పశు వైద్య అధికారి మాధవి, గ్రామాల సర్పంచులు, తదితర వివిధ విభాగాలకు చెందిన మండల అధికారులు అందరూ పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మండల స్థాయి క్రీడా పోటీలు

వివిధ పాఠశాలల విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం

గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం

ఈ నెల 30న ఆదిలాబాద్‌లో జిల్లా స్థాయి పోటీలు: మండల నోడల్ అధికారి కే. చందన్ బాబు

ప్రజా వాయిస్, బజార్‌హత్నూర్ / బోథ్ నియోజకవర్గం
బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ క్రీడా పోటీలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి కే. చందన్ బాబు మాట్లాడుతూ.. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలను ఈ నెల 30/10/2026 రోజున ఆదిలాబాద్‌లో నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా పోటీలకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి (వీజూా) బి. రాంకిషన్ పాల్గొనగా, ప్రధానోపాధ్యాయులు కే. భూమన్న, కే. ఆసిఫ్, తేజస్విని మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొమురం భీమ్ విగ్రహానికి కలెక్టర్ రాజర్షి షా ఘన నివాళులు

ఇంద్రవెల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్, ఆదివాసీ నాయకులు

గిరిజనుల హక్కుల పరిరక్షణలో కొమురం భీమ్ స్ఫూర్తి ఆదర్శప్రాయం: కలెక్టర్ రాజర్షి షా

ప్రజా వాయిస్, ఇంద్రవెల్లి/ఆదిలాబాద్

ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన వీర యోధుడు కొమురం భీమ్‌కు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఘనంగా నివాళులర్పించారు. గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఐటీడీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ పూజలు నిర్వహించి, విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆదివాసీ సమాజ అభ్యున్నతి, గిరిజనుల హక్కుల సాధన కోసం కొమురం భీమ్ చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. 'జల్, జంగల్, జమీన్' నినాదంతో ఆయన అందించిన పోరాట స్ఫూర్తి ఎప్పటికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో మహేందర్, ఎంపీవో సంజీవ్ రావు, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మెస్రం నాగ్‌నాథ్, రాయిసెంటర్ సార్‌మేడులు మెస్రం వెంకటరావు పటేల్, మెస్రం దుర్గ, ఇంద్రవెల్లి సర్పంచ్ రాథోడ్ మోహన్ సింగ్, ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, ఆదివాసీ నాయకులు పూర్కా చిత్రు, కనక తుకారామ్, జుగాదిరావు, గేడం భరత్, సుంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలకు కరీంపేట విద్యార్థిని..

ప్రజా వాయిస్,శంకరపట్నం (అక్టోబర్ 29):

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం అండర్-17 బాలికల ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు కరీంపేట గ్రామానికి చెందిన సయ్యద్ సానియా ఎంపికైంది. కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆమె కరీంనగర్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. అక్టోబర్ 30న పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లోని జూనియర్ కళాశాల మైదానంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ విషయాన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తు రాజ్‌కుమార్ తెలిపారు. విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ విజయకుమార్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. సానియాకు అభినందనలు తెలుపుతూ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



చికెన్ వ్యర్థాల టెండర్ తిరిగి నిర్వహించాలి..

మున్సిపల్ ఆదాయానికి భారీ నష్టం

ప్రజా వాయిస్ కామారెడ్డి/
జిల్లా కేంద్రమైన కామారెడ్డి మున్సిపాలిటీలో చికెన్ వ్యర్థాల సేకరణ నిర్వహించిన టెండర్ ప్రక్రియ తప్పులతో ఉందని సరిగాలేదని నిబంధనలు పాటించని చికెన్ వ్యర్థాల టెండర్ను వెంటనే తిరిగి నిర్వహించాలని బాధితుడు రాకేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన కామారెడ్డిలో మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చికెన్ వ్యర్థాల సేకరణ నిమిత్తం నిర్వహించిన దరఖాస్తులను టెండర్ బాక్స్ లో వేసి సిల్ చేసి కోడ్ చేసిన అందరి సమక్షంలో తీయాల్సి ఉండగా అధికారులు నిబంధన విరుద్ధంగా తీశారని తెలిపారు . చికెన్ వేస్టేజ్ టెండర్ కవర్లను అధికారులు తీసుకొని వాటిని తీయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కామారెడ్డి మున్సిపాలిటీ కాకుండా ఇతర జిల్లాల్లో సుమారు 8 నుంచి 12 లక్షల వరకు చికెన్ వ్యర్థాల టెండర్ నిర్వాహన జరిగిందని తెలిపారు. కామారెడ్డి లో మాత్రం రెండు లక్షల 30 వేలు మాత్రమే వెళ్లడం విచిత్రంగా ఉందన్నారు. గత మున్సిపల్ లో చికెన్ వ్యర్థాల టెండర్ మూడు లక్షల 50 వేలకు నిర్వహించారని మున్సిపల్ ఆదాయానికి నష్టం జరుగుతుందని ,సంబంధిత అధికారులు తిరిగి నిర్వహించాలని కోరారు. పేపర్ ప్రకటనలో కూడా నిబంధనల మేరకు సమయం ఇవ్వలేదని కొద్దిపాటి సమయాన్ని ఇచ్చారని అందరికీ సమాచారం తెలియజేసేలా ఉండాలన్నారు. టెండర్ నిర్వహణ లో సరైన విధానంగా లేదని తిరిగి పెట్టాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ తోపాటు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. టెండర్ నిర్వహణలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలుతో పాటు డీఈ హనుమంతరావులను పత్రిక విలేకరులు వివరణ కోరగా సమావేశానికి వెళుతున్నామని దాటవేశారు. గత సంవత్సరం కూడా 3 లక్షల 50 వేలు పైగా చికెన్ సేకరణకు టెండర్ వేయగా ప్రస్తుతం ఇంకా లక్ష తక్కువ కావడం చర్చనీయాంశంగా మారింది.

కిష్టాపురం గ్రామపంచాయతీకి భూ విరాళం

భూమి పత్రాలు అందజేసిన విసంపల్లి అంజయ్య

ప్రజా వాయిస్ అక్టోబర్29 తొర్రూర్:-
తొర్రూర్ మండలంలోని కిష్టాపురం గ్రామంలో గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలని సంకల్పంతో కిష్టాపురం గ్రామానికి చెందిన విసంపల్లి అంజయ్య గ్రామపంచాయతీ అవసరాల కోసం భూమిని విరాళంగా అందజేశారు. భూమి యొక్క పత్రాలను, కిష్టాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ నకరకంటి మాధవి సంపత్ , పంచాయతీ కార్యదర్శి పులి జ్యోతి,కి అందజేశారు. సర్పంచ్ నకరకంటి మాధవి సంపత్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కోసం భూమిని విరాళంగా ఇవ్వడం చాలా సంతోషకరమని ఆమె తెలియజేశారు. భూమి ఇచ్చిన వారికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుజాత సుధాకర్, వార్డ్ మెంబర్లు, సంపత్, ఎల్లమ్మ, రమేష్, శ్రీను ఎల్లయ్య గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ... విద్యతోనే సమాన అభివృద్ధి..!

మండల విద్యాధికారి భూక్య లక్ష్మణ్ నాయక్

ప్రజావాయిస్ వేములపల్లి
మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలను రక్షించడంతో పాటు వారికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి భూక్య లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. సమాజంలో బాలికల పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని, బాలురు, బాలికలు సమానంగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.బాలికలకు విద్యతో పాటు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ సందనబోయిన చంద్రయ్య మాట్లాడుతూ.. బాలికలు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో ఆత్మగౌరవంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లా గోవర్ధన్, అంగన్వాడి సూపర్వైజర్ రజిని, వార్డు మెంబర్ నాగరాజు, ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ టీచర్లు రమణ, శారద తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బ్యాంకు ఖాతాదారుడికి భీమా భద్రత తప్పనిసరి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎజీఎం: హేమలత

18సం.నుండి70 సం.వయస్సు వాళ్ళు ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ పొందాలి: యాదాద్రి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వీరన్న

ప్రజా వాయిస్/గుండాల:
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎస్బిఐ,ఎస్ ఎస్ టి ఎన్జీవో ఆధ్వర్యంలో ఆర్థిక అంశాలు,బ్యాంకులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం హేమలత పాల్గొని మాట్లాడుతూ బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సామాజిక భద్రతా పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధి విధానాల ప్రకారం ఏ బ్యాంకు అధికారులైన ఫోన్లు చేసి వ్యక్తిగత వివరాలను ఓటీపీలను సేకరించరు ఎలాంటి పరిస్థితులలో అయిన ఫోన్ల ద్వారా అపరిచిత వ్యక్తులకు వివరాలు ఇవ్వకూడదు ఒకవేళ సైబర్ మోసాలకు గురి అయినట్లయితే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు తెలుపాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వీరన్న మాట్లాడుతూ బ్యాంకు అకౌంట్ కలిగి 18 సంవత్సరాలు నిండి 70 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన(20రూ.),ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(436రూ.)ఇన్సూరెన్స్ లతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు అటల్ పెన్షన్ యోజన స్కీం తీసుకోవాలని తెలిపారు. ఎస్బిఐ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులందరూ సకాలంలో వ్యవసాయ రుణాలను రెన్యువల్ చేసుకోవాలని అకౌంటు ఆగిపోయిన ప్రతి ఒక్కరు రీకెవైసీ చేసుకొని ఖాతాను పునరుద్ధరించుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం కె ఝాన్సీ రాణి, ఏ ఎల్ డి ఎం వంశీ,టీజీబి మేనేజర్ నరేష్,సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్,ఉప సర్పంచ్ పెద్దిరాజు,ఎస్ ఎస్ టి కౌన్సిలర్లు పురుగుల మల్లేష్,నోముల ప్రవీణ్,ఈడీసీ మేనేజర్ రంజిత్,పంచాయతీ కార్యదర్శి సోఫియా,సిసి వెంకటేశ్వర్లు,ఎస్బిఐ సిఎస్పి మారోజు మధు,వివోఏ నర్సమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

శ్రీరంగాపూర్ తహసిల్దార్ వరలక్ష్మి

శ్రీరంగాపూర్ అక్టోబర్ 29 ప్రజా వాయిస్
డిగ్రీ (పట్టభద్రులు) పాస్ అయిన ప్రతి ఒక్కరూ మండలంలో తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని శ్రీరంగాపూర్ తహసిల్దార్ వరలక్ష్మి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఇందుకోసం నిర్ణీత ఫారమ్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో ఫామ్ 18 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మండల పరిధిలోని ప్రతి డిగ్రీ విద్యావంతుడు బాధ్యతగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆమె కోరారు.

పంటలు ఎండినా కరువు కనిపించలేదా

గుర్రంపోడును కరువు మండలంగా ప్రకటించాలి

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుడు గుండ్ల ఎల్లేష్ యాదవ్ ఆగ్రహం

ఏసీ గదుల్లో కూర్చొని సర్వేలు చేస్తే రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయి

క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నష్టపరిహారం అందించాలని డిమాండ్

ప్రజా వాయిస్ : గుర్రంపోడు మండలం
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో గుర్రంపోడుకు చోటు దక్కకపోవడంపై బీఆర్ఎస్ నాయకుడు గుండ్ల ఎల్లేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన, కరువు ప్రభావంతో ఎండిపోయిన పత్తి, వరి పంటలతో పాటు బత్తాయి తోటలను పరిశీలించారు. పెట్టుబడుల కోసం అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో ఎండిపోవడంతో ఆవేదన చెందుతున్న రైతులను పరామర్శించారు. గుర్రంపోడు మండలంలోని పడమటి ప్రాంత గ్రామాలు ఎస్ఎల్‌బీసీ కాలువకు దూరంగా ఉండటంతో సాగునీటి సౌకర్యం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. పోచంపల్లి, ములకలపల్లి, ఉట్లపల్లి, ఎస్. వెంకటాపురం, సుల్తాన్‌పురం, మక్కపల్లి, పాషవారిగూడెం, చింతగూడెం, కాల్వపల్లి, పాల్వాయి, మైలాపురం, జూన్‌తుల తదితర గ్రామాల్లో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతాల్లో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి సాగు చేసిన పత్తి, వరి పంటలు నీటి ఎద్దడితో దెబ్బతింటున్నాయని, ఏళ్ల తరబడి పెంచుకున్న బత్తాయి తోటలు సైతం ఎండిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎల్లేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి నష్టం జరుగుతున్నప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో ఏ మేరకు పరిశీలనలు చేశారని ప్రశ్నించారు. ఏ ప్రాతిపదికన గుర్రంపోడు మండలాన్ని కరువు ప్రభావిత ప్రాంతాల జాబితాలో చేర్చలేదో స్పష్టం చేయాలని కోరారు. ఏసీ గదుల్లో కాదు.. పొలాల్లోకి వచ్చి చూడాలిఅధికారులు కార్యాలయాల్లో కూర్చొని నివేదికలు రూపొందిస్తే రైతుల వాస్తవ పరిస్థితులు ఎలా తెలుస్తాయని ఎల్లేష్ యాదవ్ విమర్శించారు. ప్రతి గ్రామంలో పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎండిపోయిన పంటల విస్తీర్ణాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కరువు మండలంగా ప్రకటించాలి.. లేదంటే ఆందోళనగుర్రంపోడు మండలాన్ని తక్షణమే కరువు ప్రభావిత మండలంగా ప్రకటించాలని, నష్టపోయిన వరి, పత్తి రైతులతో పాటు బత్తాయి తోటల రైతులకు కూడా నష్టపరిహారం అందించాలని ఎల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి మండల కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

అర్హులైన పేదలకు ఇండ్లు అందేలా సహకరించండి..

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కి సీపీఐ నేత రాజారెడ్డి విజ్ఞప్తి

పేదల ఇళ్ల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తానని హామీ ఇచ్చిన జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి

ప్రజా వాయిస్/జనగామ జిల్లా బ్యూరో
జనగామ పట్టణంలో ఇళ్లు లేని అర్హులైన పేదలకు ఇండ్లు మంజూర య్యేలా ప్రత్యేక చొరవ తీసుకొని సహకరించాలని సీపీఐ జిల్లా కార్య దర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ని కోరారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో సీపీఐ నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన రాజారెడ్డి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. జనగామ పట్ట ణంలో ఇళ్లు లేని అర్హులైన పేదలను గుర్తించి, వారికి ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కి విజ్ఞప్తి చేశా రు. సీపీఐ నేతల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సానుకూ లంగా స్పందించారు. అర్హులైన పేదల ఇళ్ల సమస్యపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, వారికి ఇళ్లు అందేలా తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోమయ్య, నాయకులు శ్రీశైలం, ఐలయ్య, వెంకటాద్రి, సరిత, సత్యవతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో వారసత్వ శోభ.. పేరిణి నృత్యంతో కళావైభవం

ఏడో రోజు కొనసాగిన స్వచ్ఛంద సేవకుల శిక్షణ శిబిరం

హంపి అభివృద్ధి నమూనాపై అవగాహన

ప్రాచీన కట్టడాల పరిరక్షణపై నిపుణుల వివరణ

ప్రజా వాయిస్ ములుగు జిల్లా, పాలంపేట:/
కాకతీయుల కళావైభవానికి ప్రతీకగా నిలిచిన రామప్ప దేవాలయం వేదికగా నిర్వహిస్తున్న ప్రపంచ వారసత్వ స్వచ్ఛంద సేవకుల శిక్షణ శిబిరం ఏడో రోజు ఉత్సాహంగా కొనసాగింది. ఉదయం యోగా సాధనతో ప్రారంభమైన కార్యక్రమాలు వారసత్వ కట్టడాల పరిరక్షణ, పర్యాటక అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాల ద్వారా కొనసాగాయి. సాయంత్రం నాట్య మండపంలో నిర్వహించిన పేరిణి నృత్య ప్రదర్శనలు సంప్రదాయ కళావైభవాన్ని చాటాయి.

యోగాసనాలతో శిక్షణకు శ్రీకారం:
యోగా గురువు యోగి రాంబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవకులకు యోగాసనాల్లో శిక్షణ ఇచ్చారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా సాధన ఉపయోగపడే విధానాలను వివరిస్తూ సాధన చేయించారు. నిథిమ్ సహాయ ఆచార్యుడు గోవిందరాజు రామప్ప శాసనాల ప్రాధాన్యతను ఆధారంగా చేసుకొని పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను వివరించారు. చారిత్రక ఆధారాలను వెలుగులోకి తీసుకురావడం ద్వారా వారసత్వ ప్రదేశాల ప్రాముఖ్యతను మరింత విస్తృతంగా ప్రజలకు తెలియజేయవచ్చని వివరించారు.

హంపి అభివృద్ధి కార్యక్రమాలపై నిఖిల్ దాస్ వివరణ:
కేంద్ర పురావస్తు శాఖ పర్యవేక్షకుడు నిఖిల్ దాస్ హంపికి ప్రపంచ వారసత్వ గుర్తింపు వచ్చిన తర్వాత అక్కడ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పురావస్తు, పర్యాటక శాఖల ఆధ్వర్యంలో జరిగిన పనులను ఉదాహరణలుగా చూపిస్తూ వారసత్వ ప్రదేశాల అభివృద్ధి, పరిరక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. కేంద్ర పురావస్తు శాఖ విభాగ ఇంజినీర్ కృష్ణ చైతన్య ప్రాచీన వారసత్వ కట్టడాల పునర్నిర్మాణంలో అనుసరించే విధానాలను వివరించారు. కట్టడాల వివరాల నమోదు, నిర్మాణ సామగ్రి ఎంపిక, ఖచ్చితమైన కొలతలు, నిర్దేశిత ప్రమాణాల పాటింపు వంటి అంశాల గురించి తెలియజేశారు.

పేరిణి నృత్యంతో ప్రేక్షకులను అలరించిన కళాకారులు:
సాయంత్రం రామప్ప దేవాలయ నాట్య మండపంలో పేరిణి నృత్య ప్రదర్శనలు వైభవంగా నిర్వహించారు. నృత్య బృంద నాయకులు గురుశ్రీ, పేరిణి ప్రవీణశ్రీ, గజ్జెల రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో కళాకారులు వివిధ సంప్రదాయ నృత్య అంశాలను ప్రదర్శించారు. గణపతి గద్యం, బ్రహ్మ గద్యం, వినుడి వినుడి పేరిణి, మేళప్రాప్తి, తహనం, సమయతి, ఢమరుక యతి, పిపీలక యతి, భవానీ కౌతం, దేవి కైవరం, జయము జయము, శివ పంచభూత శబ్దాలు తదితర అంశాలతో నృత్య ప్రదర్శనలు సాగాయి. పల్నాటి శ్రీజ, బండారి తేజస్విని, గడ్డం విద్య, తుమ్మ వైష్ణవి, శ్రీ మహాలక్ష్మి, తుమ్మ సాన్విక, తొడసం గురుదేవ్, తోడెన్గా సంతోష్, అన్నెల దేవి రాజేశ్ తమ కళా ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. రామప్ప దేవాలయ నాట్య మండపంలో సంప్రదాయ నృత్యాలను వీక్షించిన వారు కళాకారుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, కార్యక్రమ సమన్వయకర్త శ్రీధర్‌రావు, కేంద్ర పురావస్తు శాఖ సిబ్బంది మల్లేశ్, భరత్, కాకతీయ వారసత్వ పరిరక్షణ సంస్థ సభ్యుడు శ్రీనివాస్, పర్యాటక మార్గదర్శి విజయ్‌కుమార్, పర్యాటక పోలీసులు బద్రు, దశరథ్, అరుణ్, దేవాదాయ, పర్యాటక శాఖల సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక భవన నిర్మాణ కార్మికులకే పనులు కల్పించాలి: లేబర్ కమిషనర్‌కు వినతి

ఇతర రాష్ట్రాల కార్మికుల రాకతో స్థానికులకు తగ్గుతున్న ఉపాధి అవకాశాలు

కార్మికుల ప్రయోజనాలు కాపాడాలని భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్

జిల్లా లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన సంఘ నాయకులు

ప్రజా వాయిస్,/ ఆదిలాబాద్
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న స్థానిక కార్మికులకు మొదటి ప్రాధాన్యతనిచ్చి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో ఎలక్ట్రీషియన్, టైల్స్, మార్బుల్, పెయింటర్, కార్పెంటర్, పీఓపీ తదితర పనుల కోసం ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు వచ్చి చేరుతుండటంతో స్థానిక భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ?ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న వలస కార్మికుల వల్ల స్థానికంగా ఏళ్లతో తరబడి పని నమ్ముకున్న కుటుంబాలు వీధిన పడే పరిస్థితి దాపురించిందని వివరించారు. కావున అధికారులు స్పందించి జిల్లాలోని భవన నిర్మాణ రంగ పనుల్లో స్థానిక కార్మికులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని లేబర్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బదర్, జిల్లా కోశాధికారి ఠాక్రే మహేందర్, నాయకులు అస్లం, హీరాలాల్, గున్ను, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి

గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) హెచ్చరిక

ప్రజా వాయిస్ హుస్నాబాద్:
డివిజన్ స్థాయి ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల నిరుపేద గౌడ కులస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం హుస్నాబాద్ ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులకు గీత కార్మికుల సమస్యలు విన్నవించేందుకు వెళ్లగా, అక్కడి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తీరుకు నిరసనగా ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.?కోహెడ మండలం వర్కోల్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు వెల్డి పరశురాములు గౌడ్ నాలుగు సంవత్సరాల క్రితం తాటి చెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. అప్పట్లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మూర్తి చొరవతో సిబ్బందిని ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి పంపి, అన్ని రకాల వైద్య పరీక్షల అనంతరం సర్టిఫికేట్లు పొంది కార్యాలయంలో సమర్పించినప్పటికీ, నేటికీ ఎక్స్ గ్రేషియా అందలేదని మండిపడ్డారు. బాధితుడు ఏళ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. అలాగే గీత కార్మికుల పింఛన్ల విషయంలోనూ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పింఛను కోసం వచ్చిన అప్రూవల్ లిస్టును మళ్లీ వెరిఫికేషన్ పేరుతో పక్కన పెడుతున్నారని దుయ్యబట్టారు. గీత కార్మికునికి సంబంధించి ఆధార్ కార్డు, ఐడీ కార్డు, ప్రస్తుత లైసెన్సు సహా అన్ని ఆధారాలు సరిగ్గా ఉన్నప్పటికీ, అప్రూవల్ లిస్టులో పేరు తప్పుగా పడితే దాన్ని సరిచేయాల్సింది మండల పరిషత్ అధికారులు అని పేర్కొన్నారు. ఆ విషయంలోనూ ఎక్సైజ్ అధికారులు గీత కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులు తమ నిర్లక్ష్య వైఖరిని వీడి, గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

40 ఏళ్ల విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం

విద్యుత్ శాఖ ఏఈ కి ఘన సన్మానం

ప్రజా వాయిస్, చిలుకూరు, అక్టోబర్ 29,

చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి గ్రామంలోనికి 40 సంవత్సరాల క్రితం వేసిన 11 కె.వి విద్యుత్ వైర్లు పాతబడిపోయి, గాలి దుమారం, వర్షాలు వచ్చినప్పుడల్లా తెగిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా తరుణంలో నూతన గ్రామ పాలకవర్గం ఈ సమస్యను సర్పంచ్ గుగులోతు లలిత, ఉప సర్పంచ్ ఉర్దండ దుర్గ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు చిలుకూరు విద్యుత్ శాఖ ఏఈ రాంశెట్టి శ్రీనివాస్ ను కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించిన ఏఈ శ్రీనివాస్ వైర్లు మారుస్తానని హామీ ఇచ్చి, వెంటనే పాత లైన్ తొలగించి దాని స్థానంలో కొత్త 11 కె.వి వైర్లను వేయించారు. దీంతో 40 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.ఈ నేపథ్యంలో జెర్రిపోతుల గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏఈ రాంశెట్టి శ్రీనివాస్, లైన్ మెన్ ఎల్లం శివ, హెల్పర్ తోడేటి నాగరాజు లను సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాటికొండ సోమిరెడ్డి, అనంతు హనుమంతరావు, మహేష్, రామ్ రెడ్డి, కోటమ్మ, చారి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుతోనే పట్టభద్రుల గొంతుక వినిపిస్తుంది

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదును సద్వినియోగం చేసుకోవాలి..

మునుగోడు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ శివ కార్తిక్

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఓటర్ రిజిస్ట్రేషన్ అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల జనసేన పార్టీ కోఆర్డినేటర్ శివ కార్తీక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చైతన్యవంతమైన పాత్ర పోషించాలని, అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్ నమోదుకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రాడ్యుయేట్లు అందరూ ముందుకొచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.?ఈ అవగాహన సదస్సులో మండల పి.ఓ.సి లు మెగావత్ రాజు నాయక్, చిన్నం ప్రశాంత్ జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

అప్రకటిత కరెంటు కోతలతో రైతాంగం ఆందోళన

కరెంటు కోతలు, లో-వోల్టేజీతో ఎండిపోతున్న పంటలు

కాలిపోతున్న మోటార్లతో రైతులకు అదనపు భారం

వెంటనే అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ డిమాండ్

ప్రజా వాయిస్, కోరుట్ల:

పంటలు పక్వానికి వచ్చే చివరి తరుణంలో అప్రకటిత కరెంటు కోతలు, లో-వోల్టేజీ సమస్యల వల్ల పంటలకు నీరు అందక కళ్లముందే ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రమైన లో-వోల్టేజీ కారణంగా పొలాల్లోని కరెంటు మోటార్లు కాలిపోయి రైతులకు అదనపు భారంగా మారుతోందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి లో-వోల్టేజీ ఉన్న ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, పంటలను కాపాడేందుకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

మర్యాల,చౌదర్‌పల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రెండో పంట సాగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఎల్‌నినో ప్రభావంతో రెండో వరి పంట సాగులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ప్రజా వాయిస్ / బొమ్మలరామారం

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో రెండో వరి పంట సాగులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచించారు. బొమ్మలరామారం మండలం మర్యాల చౌదర్‌పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రెండో పంట సాగుపై రైతులు ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలని కోరారు. ధాన్యం విక్రయించిన వారం రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర సత్యనారాయణ, తహసీల్దార్ రాధా, సింగిల్ విండో చైర్మన్ సింగిర్తి మల్లేష్, ఆత్మ కమిటీ చైర్మన్ ఎనగండ్ల సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మహిళా అధ్యక్షురాలు యంజాల కళ, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు ను కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం

రైతుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా?

సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు

జూలూరుపాడు, ప్రజా వాయిస్:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం పై సిపిఐ మండల సమితి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, కరువు ప్రభావిత ప్రాంతాల గుర్తింపులో జూలూరుపాడు మండలాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయమని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, అర్హత ఉన్న ప్రాంతాలకు

న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల జీవనోపాధికి సంబంధించిన ఇంత కీలకమైన అంశంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఒక వైపు రైతులు వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగించేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, మరోవైపు కరువు ప్రభావిత ప్రాంతాల గుర్తింపులో మండలానికి న్యాయం జరగకపోవడం ఆందోళనకరమని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలోని వాస్తవ పరిస్థితులపై సమగ్ర పరిశీలన చేపట్టాలని డిమాండ్ చేశారు. జూలూరుపాడు మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించే అంశంపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష నిర్వహించాలని, పంట నష్టపోయిన అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించాలని, రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం రైతుల ఇబ్బందులను నిర్లక్ష్యం చేయడం తగదని, మండల రైతులకు న్యాయం జరిగే వరకు సిపిఐ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య, ఎల్లంకి మధు, పొనేకంటి వెంకటేశ్వర్లు, వలమల్ల సామేలు, చీమకుర్తి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చుక్క చుక్కా జీవనధార: ఎల్‌నినో ముప్పు వేళ నీటి సంరక్షణే ఏకైక మార్గం

మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి సూచన

నిర్మల్ జిల్లా ప్రజా వాయిస్ ప్రతినిధి

ఎల్నినో ప్రభావం నేపథ్యంలో పట్టణంలో తాగునీటి వినియోగం,పొదుపుపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి సూచించారు. నీటి వృథాను అరికడుతూ, భవిష్యత్తులో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులకు పిలుపునిచ్చారు. నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ అప్పాల కావ్య,వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, తాగునీటి సరఫరా,పారిశుద్ధ్య నిర్వహణ,వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలు,మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. ఎల్నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షపాతంలో హెచ్చుతగ్గులు చోటుచేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి వార్డులో కౌన్సిలర్లు ప్రజలకు నీటి

పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటింటా నీటిని బాధ్యతాయుతంగా వినియోగించేలా ప్రజలను చైతన్యపరచడంతో పాటు, నీటి వృథాను నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.అనంతరం పలువురు కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. కౌన్సిలర్లు ప్రస్తావించిన అంశాలపై స్పందించిన వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి.సంబంధిత మున్సిపల్ అధికారులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు తెలిపారు.పట్టణ అభివృద్ధి,ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని వైస్ చైర్మన్ పేర్కొన్నారు. వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణను పటిష్ఠం చేయడంతో పాటు, తాగునీటి సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులనుఎప్పటికప్పుడు పరిశీలించి, వాటికి పరిష్కారం చూపడం ద్వారా పురపాలక సేవలను మరింత మెరుగుపరచాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం. రవిబాబు,మేనేజర్ మారుతీ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేటను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలి

బీజేపీ నాయకులు డిమాండ్

ప్రజా వాయిస్ అక్కన్నపేట

రైతాంగాన్ని ఆదుకోవడానికి అక్కన్నపేట మండలాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని బీజేపీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు, వర్షాల్లేక ఎండిపోతున్న పంటలు, పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితుల వల్ల రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే గుర్తించి అక్కన్నపేటను కరువు ప్రాంతంగా ప్రకటించి న్యాయం చేయలేకపోతే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తన పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే వారి పక్షాన బీజేపీ నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తుందని హెచ్చరించారు.ఈ మేరకు అక్కన్నపేట మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలంటూ స్థానిక తహసీల్దార్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి రైతులకు తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు సునావత్ మోహన్ నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ తిరుపతి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ లకపతిలతో పాటు మండల నాయకులు చెరుకు సంపత్, మడక రవికుమార్, అర్జున్ నాయక్, సంక్రీ సంతోష్, కళ్యాణ్ విష్ణు, సమిరెడ్డి, సలేంద్ర తిరుపతి, గంగుల కుమార్, తిరుమల రాజు, మాలోత్ రాజు నాయక్, మెడబోయిన స్వామి, బానోత్ సుమన్, దారణ రాజు, వేముల శ్రీనివాస్,

మిట్టపెల్లి కుమార్, మిట్టపెల్లి సత్యనారాయణ, జిల్లా కనకయ్య, వేముగంటి తేజ, మొక్కెర అఖిల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడమే పోలీస్ ఫ్లాగ్ డే వీక్ లక్ష్యం

గూడూరులో సైకిల్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు

ప్రజా వాయిస్ గూడూరు

పోలీస్ ఫ్లాగ్ డే వీక్‌ను పురస్కరించుకొని గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకోవడంతో పాటు, పోలీసు శాఖ విధులు, బాధ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని గూడూరు సీఐ వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ, నేరాల నియంత్రణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో

ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. పోలీస్ ఫ్లాగ్ డే వీక్ సందర్భంగా నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు పోలీసుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, పోలీసు–ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని సీఐ వినయ్ కుమార్ తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పశువులకు నాణ్యమైన పచ్చిమేత.. పశుపోషకులకు ఆర్థిక ప్రయోజనం

- జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వసంతకుమారి

ప్రజా వాయిస్ సంగారెడ్డి :

పశువులకు ఏడాది పొడవునా నాణ్యమైన పచ్చిమేత అందుబాటులో ఉంచడంతో పాటు పశుపోషకులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ప్రభుత్వం వ్యక్తిగత పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం అమలు చేస్తోందని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వసంతకుమారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన రైతులు తమ భూముల్లో పశుగ్రాస పంటలను సాగు చేసుకుని పశువులకు అవసరమైన మేతను సొంతంగా సమకూర్చుకోవచ్చని పేర్కొన్నారు. పశువులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పాల ఉత్పత్తిని పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పశు గ్రాసాన్ని సొంతంగా సాగు చేసుకోవడం వల్ల బయట నుంచి మేత కొనుగోలు చేయాల్సిన అవసరం తగ్గి, పశు పోషణ ఖర్చులను నియంత్రించుకోవచ్చని వివరించారు. తద్వారా రైతులకు అదనపు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కింద పశు గ్రాస సాగుకు అనువైన భూమి, అవసరమైన నీటి వసతి కలిగిన రైతులు అర్హత ప్రమాణాలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పశుగ్రాస సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు సామగ్రికి సంబంధించి వీబి జీ రామ్ జీ,ప్ర భుత్వ మార్గదర్శకాల ప్రకారం సహాయం అందించే అవకాశం ఉంటుంది. రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా అనువైన పశుగ్రాస పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ప్రభుత్వ సబ్సిడీ వివరాల కోసం సమీపంలోని పశువైద్యశాల లేదా సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వసంతకుమారి కోరారు.

యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి .. అదనపు కలెక్టర్ పాండు

ఘనంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహణ

ప్రజా వాయిస్ సంగారెడ్డి:

యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని ఆడిటోరియం లో జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఘనంగా ఉత్సాహ భరితంగా జరిగాయి .

ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఉత్సవాల్లో సుమారు 400 మంది యువ కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్వామి వివేకానందుడు యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తిని పెంపొందించేందుకు చేసిన బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. వివేకానందుడు 1893లో అమెరికాలోని చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంటులో అమెరికా సోదరీమణులారా, సోదరులారా అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించి

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని తెలిపారు. యువత తమలోని ప్రతిభను వెలికితీసి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు కళలు, సాహిత్యం, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలన్నారు. యువజనోత్సవాలు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు చక్కని వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. స్వామి వివేకానందుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, సమాజ సేవతో పాటు దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో భాగంగా జానపద నృత్యం, జానపద గేయం, వీధి నాటకం, తదితర కళాంశాల్లో పోటీలు నిర్వహించారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు, అక్కడ ప్రథమ స్థానం పొందిన వారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతారని అధికారులు తెలిపారు. వచ్చే జనవరిలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనేందుకు యువత తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి సంబంధిత అధికారులు, యువ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలి

- అప్పాయిపల్లిలో ఆర్థిక సమ్మిళితంపై అవగాహన

ప్రజా వాయిస్ దౌల్తాబాద్:

ప్రజలు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకొని, ప్రభుత్వ పథకాల ద్వారా అందే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ అనిత సూచించారు. దౌల్తాబాద్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో గురువారం బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక సమ్మిళితంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలను కలిగి ఉండాలని, ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేసుకోవడంతో పాటు మొబైల్ నంబర్‌ను నమోదు చేయించుకోవాలని సూచించారు. డిజిటల్ బ్యాంకింగ్ సేవలతో బ్యాంకుకు వెళ్లే అవసరం లేకుండానే అనేక లావాదేవీలను సులభంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. అయితే ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అర్హులైన ప్రజలు ఈ పథకాలలో చేరి బీమా, పెన్షన్ వంటి ప్రయోజనాలను పొందాలని కోరారు. బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంచుకొని ఆర్థిక భద్రత సాధించాలని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని బ్యాంకు ఖాతాలకు సంబంధించిన అవసరమైన ప్రక్రియలను పూర్తి

చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తేజస్విని, సుధీర్, మాజీ ఉపసర్పంచ్ కేశబోయిన ప్రభాకర్, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

చేనేత కార్మికుల కష్టాలు తీర్చాలి..

ఒక్కో చీరకు రూ. 500 కూలీ పెంచాలని వినతి

చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు సంగిశెట్టి ధనుంజయ్

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా చేనేత మగ్గాల నేత కూలీలను వెంటనే పెంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. గురువారం రోజున సంఘం అధ్యక్షులు సంగిశెట్టి ధనుంజయ్ ఆధ్వర్యంలో మాస్టర్ వీవర్స్‌కు అధికారికంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 6 సంవత్సరాల క్రితం మాత్రమే చేనేత మగ్గాల కూలీలను స్వల్పంగా పెంచారని గుర్తుచేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో అన్ని రకాల వస్తువులు, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, దీంతో మగ్గం నేసే చేనేత కార్మికులు పూట గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కుటుంబాల దుస్థితిని దృష్టిలో ఉంచుకుని మాస్టర్ వీవర్స్ తక్షణమే స్పందించాలని కోరారు. ప్రతి చీరకు కనీసం రూ. 500/- చొప్పున కూలీ పెంచాలని, ఈ అంశంపై రానున్న రెండు మూడు రోజుల్లో సానుకూల నిర్ణయం తీసుకోవాలని చేనేత కార్మిక సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గర్దాస్ రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి విడెం సాయికిషోర్, సహాయ కార్యదర్శి సింగం కృష్ణ, కోశాధికారి చిలుకూరి శ్రీనివాస్, సంగిశెట్టి నరేష్, గంజి రాజేష్, గంజి అంజయ్య, విడం వెంకటేష్, గంజి రాములు తదితరులు పాల్గొన్నారు

టీఎస్‌యూటీఎఫ్ ఏడవ మహాసభలను విజయవంతం చేయాలి

ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్

ప్రజావాయిస్ వేములపల్లి :

నవంబర్ 1, 2 తేదీలలో కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏడవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్ అన్నారు గురువారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏడవ మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం విద్యార్థులందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందించడం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ మహాసభలు జరుగుతున్నాయని జిల్లా మహాసభలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు దాసరి ప్రభాకర్, పత్తిపాటి.వినయ్ కుమార్, మండల అధ్యక్షుడు బైరం బాలరాజు తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అబ్బాస్ అలీ, రవి , సైదులు, సిహెచ్ సైదులు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం...

ఈటల రాజేందర్ జన సంకల్ప యాత్రకు దామెర మండల నాయకుల మద్దతు...

ప్రజా వాయిస్ హన్మకొండ /దామెర

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన జన సంకల్ప యాత్ర మూడవ రోజు కీసర నుంచి ప్రారంభమైంది. ఈ యాత్రకు మద్దతుగా దామెర మండల నాయకులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్, పిట్టల రమేష్ ముదిరాజ్, చెక్క సతీష్, కందుల రవి వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీసరలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఈటల రాజేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఆరుగురు ముఖ్యమంత్రులతో పోరాడిన అనుభవం తనకుందని, ఇతరులపై నిందలు వేయడానికి కాకుండా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించాలనే సంకల్పంతోనే ఈ పాదయాత్ర చేపట్టినట్లు స్పష్టం చేశారు.

రక్తదానంతో మానవత్వాన్ని చాటిన గాయత్రి కళాశాల విద్యార్థులు

- పోలీసు అమరవీరులకు ఘన నివాళి..

- ప్రాణదానం కంటే గొప్ప దానం మరొకటి లేదు

ప్రజా వాయిస్, పెద్దపల్లి

పోలీసు అమరవీరుల త్యాగాలకు ఘన నివాళులర్పిస్తూ భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో గాయత్రి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సమ్మద్‌తో పాటు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే మహత్తర కార్యక్రమంలో భాగస్వాములై విద్యార్థులు సేవాభావాన్ని చాటుకున్నారు.

కోరుట్లలో ఘనంగా దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలు

సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణ

ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటుకున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేసిన ఎంఈఓ గంగుల నరేశం, డాక్టర్ శివకుమార్

శనివారం జిల్లా స్థాయి పోటీలు

ప్రజా వాయిస్, కోరుట్ల:

కోరుట్ల మండల కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. పోటీల అనంతరం ఎంఈఓ గంగుల నరేశం, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శివకుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. శారీరక లోపాలు విద్యార్థి ప్రతిభకు అడ్డంకి కావని, ఇలాంటి పోటీలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అంకం దామోదర్, ప్రత్యేక ఉపాధ్యాయులు ఉపేంద్ర, భాగ్యలక్ష్మి, స్రవంతి, సీఆర్పీ పి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో 'దిశా' గల్ఫ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సూచన

నైపుణ్య శిక్షణతో గల్ఫ్‌లో మంచి ఉద్యోగాలు సాధించవచ్చని వెల్లడి

యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న సంస్థ డైరెక్టర్ రాజు

ప్రజా వాయిస్, కోరుట్ల:

గల్ఫ్ వెళ్లే యువత నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోకుండా, సరైన సాంకేతిక నైపుణ్యం సాధించి ఉన్నత ఉద్యోగాలు పొందాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పిలుపునిచ్చారు. మండలంలోని కల్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'దిశా గల్ఫ్ కోర్సుల శిక్షణ కేంద్రాన్ని' ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మోసపూరిత ఏజెంట్లను నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని, నైపుణ్య శిక్షణతో విదేశాల్లో మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు సాధించాలని సూచించారు. అనంతరం సంస్థ డైరెక్టర్ రాజు మాట్లాడుతూ.. గత పదేళ్లుగా వేలాది మందికి శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉన్నత హోదాల్లో స్థిరపడేలా చేశామని, స్థానిక యువత ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, వనతడుపుల అంజయ్య, నత్తి రాజ్‌కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులగణన చేపట్టాలి !

ఏ ఐ కె ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి

ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర గౌర అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలోని వివిధ సామాజిక వర్గాల జనాభా, వారి సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులకు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి రావాలంటే కులగణన అవసరమని పేర్కొన్నారు. హన్మకొండ రాంనగర్ సిటీ మహిళా డిగ్రీ కళాశాల లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశశీ బి ఎల్ ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా వల్లెపు ఉపేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.., దేశంలో సామాజిక న్యాయం సాధించాలంటే వివిధ కులాల జనాభా ఎంత ఉంది, ఆయా వర్గాలు విద్య, ఉద్యోగాలు, ఉపాధి, ఆర్థిక వనరులు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో ఏ స్థితిలో ఉన్నాయో తెలియజేసే విశ్వసనీయమైన గణాంకాలు అవసరమని అన్నారు. కులగణన ద్వారా లభించే సమాచారాన్ని ఆధారంగా చేసుకొని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అవసరమైన విధానాలను

రూపొందించవచ్చని పేర్కొన్నారు. కులగణన కేవలం జనాభా లెక్కింపు మాత్రమే కాదు.. సామాజిక అసమానతలను గుర్తించి, వాటిని తొలగించేందుకు అవసరమైన విధాన రూపకల్పనకు కీలకమైన సాధనం అని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఇతర సామాజిక వర్గాల అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు వాస్తవ గణాంకాల ఆధారంగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులాలవారీగా జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడానికి, అభివృద్ధి ఫలాలు సమానంగా అందించడానికి, రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక న్యాయ లక్ష్యాలను సాధించడానికి కులగణన దోహదపడుతుందని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని చిరంజీవులు డిమాండ్ చేశారు. యం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, భారత్ బచావో రాష్ట్ర అడ్వాజర్ డాక్టర్ రాజా మమ్మద్, భారత్ బచావో జిల్లా చైర్మన్ దొమ్మటి ప్రవీణ్, కుమార్, మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో కామారెడ్డి బి సీ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, యూ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోతు రాజేష్ నాయక్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, జ్యోతి రావు పూలేసంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, ఏ ఐ సి టి యూ అధ్యక్ష కార్యదర్శులు మంద బద్రయ్య, మొగిలి శ్రీనివాసరావు బీఎల్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు చీపురు ఓదయ్యా, కునురూ వెంకటేశ్వర్లు, యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా 4, వ మహా సభల ను జయప్రదం చేయండి

కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల

మంద శ్రీకాంత్ SFI హనుమకొండ జిల్లా కార్యదర్శి

ప్రజా వాయిస్ హన్మకొండ / కాకతీయ యూనివర్సిటీ

నవంబరు 25, 26,27, తేదీలలో హనుమకొండ నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా 4, వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు గురువారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి ని నియమించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల హాస్టల్స్ లలో చదువుకునే విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు గావీస కాలేజీ ,హాస్టల్స్ కు కూడా సొంత భవనాలు లేవని అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు చదువుకుంటున్నారన్నాని తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విద్య రంగ సమస్యలను పరిష్కరించడం లో విఫలమైందని. రాష్ట్ర వ్యాప్తంగా 8,154 కోట్ల స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయని. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకుందామంటే వారి సొంత డబ్బులు కట్టి తీసుకుంటున్నారన్నారు ఈ మహాసభల్లో హనుమకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా రంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపుదిద్దుకొని విద్యా రంగ సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు చేస్తూ ముందుకు వెళ్తామన్నారు ఈ మాహసభల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించి విజయవంతం చేయలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయి కుమార్, బిరెడ్డి జస్వంత్ ,జిల్లా కమిటీ సభ్యులు నాగరాజ్, భాను ప్రసాద్ ,మణిదీప్, రాజ్ కుమార్, సాయి, రణదీప్, తదితరులు పాల్గొన్నారు

బండ్ అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి

ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి

వడ్డేపల్లి చెరువు బండ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న జిల్లా వాసులకు ఆహ్లాద వాతావరణం అందించేందుకు చేపట్టిన వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా జరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం వడ్డేపల్లి బండ్ పై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బండ్ అభివృద్ధి

పనులలో భాగంగా చేపట్టిన రిటైనింగ్ వాల్, గ్రిల్స్, టైల్స్, వాష్ రూమ్, లైటింగ్, పెయింటింగ్, జిమ్, కాంపౌండ్ వాల్, తదితర పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. బండ్ కింద ఏర్పాటు చేసే ఫుడ్ జోన్స్ దగ్గర ఉండే సీటింగ్, వాల్ పెయింటింగ్, గ్రీనరి, పిల్లల ఆట స్థలం వద్ద ఏర్పాటు చేయాల్సిన అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... బండ్ అభివృద్ధి పనులలో భాగంగా ఫుడ్ కోర్ట్ కు కలర్స్ వేయించాలని, వాటి కి సంబంధించిన ప్రతిపాదనలను త్వరగా అందజేయాలన్నారు. బండ్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేందుకు గ్రీనరీని ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ దీపాలు, వాటికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణకు కేంద్రం రూ.50 వేల కోట్ల ప్రత్యేక నిధులు ప్రకటించాలి

వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు, ఆహార ధాన్యాల పంటలకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలి.

ప్రజా వాయిస్ తాండూర్/బెల్లంపల్లి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన తెలంగాణ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్ల ప్రత్యేక నిధులు ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు, ఆహార ధాన్యాల పంటలకు ఎకరాకు రూ.30 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. మంచిర్యాల జిల్లాలోని తాండూరు మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన పత్తి పంటలను పరిశీలించేందుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలోని రాష్ట్ర బృందం అక్టోబర్ 29న తాండూరు మండలంలో పర్యటించింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ, తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మంచిర్యాల జిల్లాలోని 11 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ తాండూరు మండలాన్ని మినహాయించడం సరికాదని పేర్కొన్నారు. పంట నష్టాలను సమగ్రంగా అంచనా వేసి, బాధిత రైతులకు తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని, కిలో బియ్యం ధర రూ.90కు చేరిందని జాన్ వెస్లీ పేర్కొన్నారు. పెరిగిన ధరలతో పేదలు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ధరలను నియంత్రించడంతో పాటు రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు తగ్గడంతో కూలీలకు ఉపాధి లభించడం లేదని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి, రోజుకు రూ.800 కూలి చెల్లించాలని కోరారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకాన్ని అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, కరువు బాధిత రైతులు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కరువు ప్రాంతాలకు తక్షణ సహాయం అందించాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని

హెచ్చరించారు.

సీపీఎం రాష్ట్ర బృందానికి ఘన సన్మానం

తాండూరు మండల కేంద్రంలోని ఐబీ (ఇరిగేషన్ బంగ్లా)లో సీపీఎం తాండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో పాటు రాష్ట్ర బృంద సభ్యులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.డి. అబ్బాస్, భూపాల్, ఎం.వి. రమణ, ఆశన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నగేష్, జిల్లా కార్యదర్శి బోడంకి చందు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, గుమాస అశోక్, తాండూరు మండల కార్యదర్శి దాగం రాజారాం, సాంబార్ వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యుడు దాగం శ్రీకాంత్, పాయిరాల రాములు, దుర్గం నాన్నయ్య, బొల్లం రాజేశం, కొమ్మ రాజయ్య తదితర సీపీఎం నాయకులు, రైతులు, కౌలుదారులు పాల్గొన్నారు.

రిజర్వాయర్లున్నా కరువెందుకు?

- కరువు మండలాల గుర్తింపులో ప్రభుత్వ నిర్లక్ష్యం
- భారీ ప్రాజెక్టులున్నా రైతులకు ప్రయోజనాలేవీ?
- రైతుల సమస్యపై బీఆర్ఎస్ అంటీముట్టనితనం
- మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి
- నిర్వాసితులపై పన్నుల భారం తగ్గించాలి
- తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి

ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :
గజ్వేల్ నియోజకవర్గంలో భారీ రిజర్వాయర్లు నిర్మించి నీటిని నింపినా రైతులకు ఆశించిన సాగునీటి ప్రయోజనాలు అందడం లేదని, మరోవైపు అర్హమైన మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి విమర్శించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రిజర్వాయర్లు ఉన్న ప్రాంతంలోనే రైతులు కరువు పరిస్థితులను ఎదుర్కోవడం ప్రభుత్వాల పనితీరుకు నిదర్శనమని అన్నారు.

భారీ ప్రాజెక్టులున్నా రైతులకు ప్రయోజనాలేవీ?
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కొండపాక, తొగుట మండలాల్లో మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో 50 టీఎంసీల నీటిని, మర్కుక్ మండలంలోని కొండపోచమ్మసాగర్‌లో 15 టీఎంసీల నీటిని 2020లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిందని యాదగిరి గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా గజ్వేల్‌తో పాటు ఇతర జిల్లాలకు సాగునీరు అందించి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని అప్పట్లో ప్రకటించారని పేర్కొన్నారు. అయితే భారీ ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు ఆశించిన ప్రయోజనాలు అందకపోవడం బాధాకరమన్నారు.

కరువు మండలాల గుర్తింపులో ప్రభుత్వ నిర్లక్ష్యం
రిజర్వాయర్లు నిర్మించి నీటిని నింపామని గొప్పలు చెప్పుకోవడం కాదని, వాటివల్ల రైతులకు ఎంత ప్రయోజనం చేకూరిందో ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని యాదగిరి ప్రశ్నించారు. సాగునీరు అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించినప్పుడు, ఇప్పుడు రైతులు కరువు పరిస్థితులను ఎందుకు ఎదుర్కొంటున్నారో వివరించాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని అర్హమైన మండలాలను కరువు మండలాలుగా ఎందుకు ప్రకటించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతుల పరిస్థితిని పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న మండలాలను కరువు మండలాలుగా గుర్తించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రైతుల సమస్యపై బీఆర్ఎస్ అంటీముట్టనితనం
గతంలో ఈ రిజర్వాయర్ల వల్ల ప్రయోజనం లేదని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని యాదగిరి ప్రశ్నించారు. ప్రాజెక్టుల ప్రయోజనాలపై గతంలో విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కరువు పరిస్థితులపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని అన్నారు. అదే సమయంలో గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కూడా రైతుల సమస్యల పరిష్కారం కోసం గట్టిగా పోరాడటం లేదని విమర్శించారు. రైతులకు సాగునీరు, కరువు సహాయం అందించే అంశాలపై రెండు పార్టీలు బాధ్యత వహించాలని, రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా రైతులకు మేలు చేసే చర్యలు చేపట్టాలని సూచించారు.

మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి
మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం తమ ఆస్తులను వదులుకున్న కుటుంబాలకు శాశ్వత జీవనోపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిర్వాసితుల సమస్యలపై పోరాడిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పట్టించుకోకపోవడం సరికాదని విమర్శించారు. భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారు గౌరవంగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిర్వాసితులపై పన్నుల భారం తగ్గించాలి
మల్లన్నసాగర్ నిర్వాసితుల నివాస ప్రాంతాలను గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయడంతో వారిపై మున్సిపల్ పన్నుల భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యాదగిరి కోరారు. ఇప్పటికే భూములు, ఇళ్లు కోల్పోయి జీవనోపాధి కోసం ఇబ్బందులు పడుతున్న కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపడం సమంజసం కాదన్నారు. నిర్వాసితుల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పన్నుల విషయంలో తగిన వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల కరువు సమస్యలు, నిర్వాసితుల ఉపాధి, పన్నుల భారం వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మరోసారి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు, గజ్వేల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాని రాజు, గజ్వేల్ పట్టణ యువజన అధ్యక్షుడు కూరాకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఆకునూరు విద్యార్థి

ప్రజా వాయిస్ సైదాపూర్:-
మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎర్రల రక్షిత ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరి సుధాకర్ తెలిపారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి ఎర్రల రక్షితను అభినందించారు. సెప్టెంబర్ 17న కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిమ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అక్టోబర్ 30న పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ లో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో రక్షిత పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు సుధాకర్ అన్నారు. జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి కీ ఎంపిక కావాలని విద్యార్థి కి సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి నిర్మల ఉపాధ్యాయులు హన్మాండ్ల భాస్కర్ సమ్మయ్య చిరంజీవి అనిత సుజాత తదితరులు పాల్గొన్నారు

పదో తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం

ఉపాధ్యాయుడు భూపతిరెడ్డి సొంత ఖర్చులతో విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజా వాయిస్ దౌల్తాబాద్:
పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు భూపతిరెడ్డి తన సొంత ఖర్చులతో పదో తరగతి విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుతూ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రతిరోజూ పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకుంటూ, ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు భూపతిరెడ్డి తన సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడంతో పాటు పరీక్షల సన్నద్ధతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రతి విద్యార్థి విద్యాపరంగా రాణించేలా పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణవేణి, పరమేశ్వరి, మంజుల, మేణక, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు....

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ప్రజా వాయిస్ హన్మకొండ /ఆత్మకూర్
హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలతో సమన్వయ సభ్యులు కాంతలా కేశవ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు జిల్లపెల్లి సుధాకర్ , క్లస్టర్ ఇంచార్జి లు మందపెల్లి మధుకర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సమన్వయంతో కార్యాచరణ చేపట్టారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియను ముమ్మరం చేశారు. పట్టభద్రులను సంప్రదిస్తూ,ఓటరు నమోదుకు అవసరమైన వివరాలను సేకరిస్తూ,అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషి కృషి చేయాలని. నూతనంగా ఓటు నమోదు చేసుకునే వారికి ఎమ్మెల్సీ ఓటు ప్రాధాన్యతపై పట్టభద్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందపెల్లి మిరియా–ప్రసాద్, మాజీ ఎంపీటీసీ మందపెల్లి మమత–రవీందర్,మంగ సందీప్ కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

నీరు లేక ఎండిపోయిన పంటల పరిశీలన..
రైతులకు నష్టపరిహారం అందే వరకు పోరాటం..
24 గంటల కరెంట్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారు.మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

ప్రజా వాయిస్ టేక్మాల్ :
టేక్మాల్: మండలంలో నీటి ఎద్దడితో వరి, పత్తి పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, టేక్మాల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కుసంగి, ధన్నూర, కొరంపల్లి, పల్వంచ గ్రామాల్లో ఆయన పర్యటించి నీటి కొరతతో ఎండిపోయిన వరి, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటల పరిస్థితిని గమనించి, రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంటలు సాగు చేసేందుకు రైతులు ఎంతో కష్టపడి పెట్టుబడులు పెట్టారని, పంటలు చేతికొచ్చే సమయంలో నీటి కొరత కారణంగా ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల రూపంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టిన రైతులకు ప్రస్తుతం ఆ పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. పంటలు ఎండిపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలకు సరిపడా నీరు అందకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని, ఈ పరిస్థితిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని చంటి క్రాంతి కిరణ్ అన్నారు. క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి, నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులను కోరారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు నష్టపరిహారం అందే వరకు పోరాటం
పంటలు ఎండిపోయి నష్టాల్లో కూరుకుపోయిన రైతులు అధైర్యపడవద్దని చంటి క్రాంతి కిరణ్ భరోసా ఇచ్చారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించే వరకు పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తే, చివరకు నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోయి అప్పులు తీర్చలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను ప్రభుత్వం అర్థం చేసుకుని, వారిని ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతు కుటుంబాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

24 గంటల విద్యుత్ ఎక్కడ?
రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తామని చెప్పిన ప్రభుత్వం, ప్రస్తుతం రైతులకు అవసరమైన విద్యుత్ అందించడంలో విఫలమవుతోందని చంటి క్రాంతి కిరణ్ విమర్శించారు. నిరంతర విద్యుత్ అందుతుందన్న ఆశతో పంటలు సాగు చేసిన రైతులు, తగిన విద్యుత్ సరఫరా లేక నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యుత్, నీటి సమస్యల కారణంగా పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.రైతులకు సాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ఉంటే వారి ఇబ్బందులు మరింత పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. వ్యవసాయాన్ని కాపాడటానికి, రైతుల పెట్టుబడులు వృథా కాకుండా చూడటానికి ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

కరువు మండలంగా ప్రకటించి ఆదుకోవాలి
టేక్మాల్ మండలంలోని కుసంగి, ధన్నూర, కొరంపల్లి, పల్వంచ గ్రామాల్లో పంటల పరిస్థితిని ప్రభుత్వం పరిశీలించాలని చంటి క్రాంతి కిరణ్ కోరారు. నీటి కొరతతో పంటలు ఎండిపోయిన ప్రాంతాలను గుర్తించి, నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయాలని అన్నారు. మండలంలో నెలకొన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని టేక్మాల్‌ను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు తగిన సహాయం అందించాలని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోతులు వృద్ధురాలుపై దాడి

కాలును కోరకడంతో తీవ్రమైన గాయం
కోతుల కుక్కల బెడద నుంచి కాపాడాలి, కాలనీ వాసుల విజ్ఞప్తి

(ప్రజా వాయిస్) చేగుంట:
కోతుల కుక్కల విహారంతో ప్రజలు భయందోళనలకు గురి, చేగుంట పట్టణంలోని 14 వార్డు ఎన్జీవోస్ కాలనీలో కోతుల బెడద తీవ్ర ఉగ్రరూపం దాల్చడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు; గురువారం నాడు ఎన్జీవోస్ కాలనీకి చెందిన అన్నం శివమ్మ అనే మహిళపై కోతులు ఒకేసారి గుంపుగా వచ్చి దాడి చేసినాయి, ఆమె కాలును తీవ్రంగా కొరకడంతో తీవ్ర గాయమైంది; గమనించిన కుటుంబ సభ్యులు, వెంటనే ఆమెను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు; కాగా కాలనీలో గత కొంతకాలంగా కోతులతో పాటు వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని, రోడ్లపై నడవాలంటేనే ప్రజలు మహిళలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు వణికిపోతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు; గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కాలనీలో స్వైరవిహారం చేస్తున్న కోతులు, వీధి కుక్కలను పట్టుకుని ప్రజలకు రక్షణ కల్పించాలని కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు,

రాహుల్ సభకు సంగారెడ్డి నుంచి ఢిల్లీ బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

- కార్యకర్తల బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జగ్గారెడ్డి

ప్రజా వాయిస్ సంగారెడ్డి :
నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగే రాహుల్ గాంధీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో బయలుదేరారు. సంగారెడ్డి ఐబీ వద్ద అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంటకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించారు.సదాశివపేట మండలం నుంచి సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిద్దన్న, శ్రీనివాస్ యాదవ్‌లతో కలిపి మొత్తం 46 మంది బయలుదేరారు. కొండాపూర్ మండలం నుంచి ఆత్మ చైర్మన్ ప్రభు, నాయకులు నర్సింహారెడ్డి, మల్లారెడ్డిలతో కలిపి 26 మంది ఢిల్లీ పయనమయ్యారు. నిర్మల జగ్గారెడ్డి, భరత్ సాయిరెడ్డిలతో సహా సంగారెడ్డి నియోజకవర్గం నుంచి మొత్తం 150 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సభకు హాజరుకానున్నారు. బస్సుల ప్రారంభ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి, సుదీప్, బబ్బు తదితరులు పాల్గొన్నారు.